స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 46 | ఆదివారం, 5 జులై, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 46 | SATURDAY, JULY 5, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


వర్షాభావ జిల్లాల్లో

## క్షేత్రస్థాయిలో పర్యటించండి

- రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించండి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ సంజయ్ జాజు

2




### నాడు మిడ్జిల్ ప్రజలు నాటిన మొక్క

# ఇవాళ మహావృక్షమైంది

**జడ్పీటీసీ, ఎమ్మెల్సీగా విజయానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు**



- పేదలకు సేవచేసే భాగ్యం దక్కడం అదృష్టం
- పాలమూరు నుంచి ఎందరో మహానుభావులు వచ్చారు
- పాలమూరు బిడ్డలు పార పట్టగలరు.. పాలన చేయగలరు
- మిడ్జిల్ నన్ను భుజానికెత్తుకుని ఆదరించింది
- మిడ్జిల్ మండల అభివృద్ధి బాధ్యత ఇక భట్టిదే
- బీఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారు
- ఆ కుటుంబాలకు వేల ఎకరాల ఫామ్‌హౌజ్‌లు ఎలా వచ్చాయి
- మిడ్జిల్ రాజకీయ కృతజ్ఞతా సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

> *మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు మండలాల్లో 2006లో డార్క్ మండలాలుగా ఉండేవి. నా రాజకీయ జీవితంలో కీలకమైన మిడ్జిల్ మండలానికి ఏదైనా చేయాల్సిన బాధ్యత నా ఉంది. మిడ్జిల్ మండలాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత నాపై ఉంది. మిడ్జిల్ మండలాన్ని దత్తత తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కని కోరుతున్నా. ఒకప్పుడు డార్క్ మండలమైన మిడ్జిల్ అభివృద్ధి చెందిన మండలంగా మారాలి.*
>
> *- రేవంత్ రెడ్డి, (ముఖ్యమంత్రి, తెలంగాణ)*

*మహబూబ్‌నగర్, (వార్త వేదిక సూర్య):* ఆనాడు మిడ్జిల్ మండల ప్రజలు నాటిన మొక్క ఇవాళ మహా వృక్షమై, ప్రజలకు సేవ చేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తొలిసారిగా 2006 జులై 4న మిడ్జిల్ ప్రజలు ఆశీర్వదించారని గుర్తు చేసుకున్నారు. 20ఏళ్ల రాజకీయ జీవితం పూర్తయిన సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా మిడ్జిల్‌లో నిర్వహించిన కృతజ్ఞత సభలో సీఎం మాట్లాడారు. తన రాజకీయ ప్రయాణంలో కీలకమైన మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మిడ్జిల్, కల్వకుర్తి ప్రాంతాలకు గతంలోనూ గొప్ప గొప్ప నాయకులు ఉండేవారు. హైదరాబాద్ రాష్ట్రానికి తొలి సీఎంగా చేసిన బూర్గుల రామకృష్ణారావు మహబూబ్‌నగర్ బిడ్డే. ఎంపీగా, కేంద్రమంత్రిగా దేశానికి సేవలందించిన జైపాల్‌రెడ్డి ఈ జిల్లా బిడ్డే. 2006లో జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థిగా మిగతా 2లో..



### ప్రజానాయకుడు
## మన రేవంత్

- ప్రజల కోసం పరితపించే పెద్ద మనసు ఆయన సొంతం
- నిరంతరం పేదల సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న వ్యక్తి
- మిడ్జిల్ సభలో సిఎం రేవంత్‌పై భట్టి విక్రమార్క ప్రశంసలు

2 లో..

### రేవంత్‌కి బండి విషెస్..

ప్రజా జీవితంలో రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్న సిఎం రేవంత్‌కి కేంద్ర మంత్రి బండి సంజయ్ శుభాకాంక్షలు తెలిపారు. "కేసీఆర్, రేవంత్.. ఇద్దరూ కష్టపడి పైకొచ్చినవారే. సీఎం రేవంత్ 6 గ్యారంటీలు అమలు చేయాలి. 'సర్' పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోంది. హిందువుల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోంది" అని బండి సంజయ్ అభిప్రాయపడ్డారు.

## రంకెలు వేసినంత మాత్రాన అంకెలు మారవు

- డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క బీఆర్ఎస్‌పై గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు
- అప్పులపై తప్పుడు లెక్కలు
- బీఆర్ఎస్ దిగిపోయేనాటికి అప్పు రూ.4.14 లక్షల కోట్లు మాత్రమే
- మండిపడ్డ బీఆర్ఎస్ అగ్రనేత హరీష్‌రావు



*హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):* బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మొత్తం అప్పు రూ.5.16 లక్షల కోట్లు అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పిన మాటలు అవాస్తవమని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ చేసిన రూ.15 వేల కోట్ల అప్పును కూడా బీఆరఎస్ ఖాతాలో చూపారని విమర్శించారు. రంకెలు వేసినంత మాత్రాన అంకెలు మారిపోవంటూ ఘాటుగా స్పందించారు. హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయేనాటికి చెల్లించాల్సిన మిగతా 2లో..



### అభివృద్ధి కార్యక్రమాల్లో
## వేగం పెంచాలి

- క్యూర్ పరిధిలో అర్బన్ హౌసింగ్‌కు అత్యంత ప్రాధాన్యత
- రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలకు ఆధునిక శాశ్వత భవనాలు
- ప్రభుత్వ ప్రాధాన్యతల అమలులో సమన్వయంతో పనిచేయాలి
- అధికార యంత్రాంగానికి మంత్రి పొంగులేటి దిశానిర్దేశం

*హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):* రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో వేగం పెంచాలని, ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. క్యూర్ పరిధిలో అఫర్డబుల్ ఎలఐజి అర్బన్ హౌసింగ్ స్కీమ్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణంపై శనివారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మిగతా 2లో..

### ఇంధన సంక్షోభం నుంచి
## గట్టెక్కాం..

- సామాన్యులపై భారం పడకుండా చూశాం
- అమెరికా-ఇరాన్ యుద్ధం వేళ ప్రజలను భయపెట్టే యత్నాలు జరిగాయి
- సమర్థంగా సవాళ్లను అధిగమించగలిగాం
- రాజస్థాన్‌లో గ్రీన్ రిఫైనరీని ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ

2 లో..



# 61 ఏళ్ల నిరీక్షణకు తెర

- 322 మంది పేదలకు పట్టాలు పంపిణీ చేసిన సీఎం
- సామాజిక న్యాయం పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని ముఖ్యమంత్రి వ్యాఖ్య
- ఏడాదిలో రాష్ట్రవ్యాప్తంగా భూ వివాదాలు పరిష్కరిస్తాం
- అభివృద్ధి కోసం యజ్ఞం చేస్తుంటే? రాక్షసుల్లా అడ్డుపడుతున్నారు
- ఏపీ సీఎం చంద్రబాబు

*కుప్పం, జూలై 4 (వార్త వేదిక సూర్య):* ఆరు దశాబ్దాగా భూమి కోసం ఎదురుచూస్తున్న కంగుంది గ్రామంలోని 322 కుటుంబాల నిరీక్షణకు ముఖ్యమంత్రి చంద్రబాబు తెర దించారు. తరతరాగా సాగుచేస్తున్న భూములః5 అధికారిక హక్కు పత్రాలు అందుకోవడంతో లబ్ధిదారుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. కుప్పం నియోజకవర్గంలోని కంగుందిలో నిర్వహించిన డీటీ పట్టా పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 460.19 ఎకరా భూమికి సంబంధించిన పట్టాదారులకు అందజేశారు. పట్టా పంపిణీకి సంబంధించి శిలాఫలఃం ఆవిష్కరించారు. మిగతా 2లో..



## వైభవ్ వచ్చేశాడు

- ఇంటర్నేషనల్ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన సూర్యవంశీ
- ఎట్టకేలకు వైభవ్‌కు టీమ్ఇండియాలో చోటు
- ఇంగ్లాండ్‌తో రెండో టీ20లో బరిలోకి దిగిన యువ బ్యాటర్
- 37ఏళ్ల నాటి దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ రికార్డ్ బ్రేక్

2



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
ఆదివారం
5 జులై, 2026
సంపుటి: 2 | సంచిక: 46
Follow:

# వైభవ్ వచ్చేశాడు

**స్పోర్ట్స్ డెస్క్:** భారత క్రికెట్‌లో సరికొత్త చరిత్ర. 15ఏళ్ల బిహార్ చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీకి ఎట్టకేలకు టీమ్‌ఇండి యాలో చోటు దక్కింది. ఇంగ్లాండ్‌తో జరుగు తున్న రెండో టీ20 మ్యాచ్‌లో వైభవ్‌కు మేనేజ్ మెంట్ చోటు కల్పించింది. సంజు శాంసన్‌ను పక్కనపెట్టి వైభవ్‌కు టీమ్‌ఇండియాలో ఛాన్స్ ఇచ్చింది. దీంతో భారత సీనియర్ పురుషుల క్రికెట్ జట్టులో స్థానం దక్కించుకున్న అతిపిన్న వయస్కుడిగా వైభవ్ రికార్డు సృష్టించాడు. ప్రస్తుతం వైభవ్ వయసు 15ఏళ్ల 99 రోజులు. ఈ క్రమంలో దిగ్గజం సచిన్ టెడూల్కర్ రికార్డ్ బ్రేక్ అయ్యింది. అంతర్జాతీయ క్రికెట్‌లోకి సచిన్ తెందుల్కర్ 1989లో ఎంట్రీ ఇచ్చాడు. అప్పటికి ఆయన వయసు 16ఏళ్ల 205 రోజులు. సచిన్ కరాచీలో పాకిస్థాన్‌తో జరిగిన టెస్టు మ్యాచ్‌లో అరంగేట్రం చేశాడు. అలా 37ఏళ్ల నుంచి ఇంటర్నేషనల్ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన యంగెస్ట్ ప్లేయర్ రికార్డు సచిన్ పేరిటే కొనసాగుతూ వచ్చింది. తాజా మ్యాచ్‌తో ఆ రికార్డును వైభవ్ తన పేరిట లిఖించుకున్నాడు. భారత్ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన అతి పిన్న వయస్కుడిగా రికార్డు కొట్టాడు. వైస్‌కెప్టెన్ తిలక్ వర్మ వైభవ్‌కు డెబ్యూ క్యాప్ ఇచ్చాడు.

### ఇంటర్నేషనల్ క్రికెట్‌లోకి అతి చిన్న వయసులో ఎంట్రీ ఇచ్చిన భారత క్రికెటర్లు

1. వైభవ్ సూర్యవంశీ - 15ఏళ్ల 99రోజులు vs ఇంగ్లాండ్- టీ20(2026)
2. సచిన్ తెందుల్కర్ - 16ఏళ్ల 205రోజులు vs పాకిస్థాన్- టెస్టు(1989)
3. సచిన్ తెందుల్కర్ - 16ఏళ్ల 238రోజులు vs పాకిస్థాన్- టెస్టు(1989)
4. పియూశ్ చావ్లా - 17ఏళ్ల 75రోజులు vs ఇంగ్లాండ్ - టెస్టు(2006)
5. లక్ష్మణ్ శివరామకృష్ణణ్ - 17ఏళ్ల 118 రోజులు vs వెస్టిండీస్ - టెస్టు(1983)
6. పార్థివ్ పటేల్ - 17ఏళ్ల 152 రోజులు vs ఇంగ్లాండ్ - టెస్టు (2002)
7. మహేందర్ సింగ్ - 17 ఏళ్ల 193 రోజులు vs పాకిస్థాన్- టెస్టు (1982)
8. మహేందర్ సింగ్ - 17 ఏళ్ల 193 రోజులు vs పాకిస్థాన్- వన్డే (1983)
9. విజయ్ మెహ్రా - 17ఏళ్ల 265 రోజులు vs న్యూజిలాండ్ - టెస్టు (1955)
10. హర్భజన్ సింగ్ - 17ఏళ్ల 265 రోజులు vs ఆస్ట్రేలియా- టెస్టు (1998)

# ఆస్ట్రేలియా పర్యటనకు ముందే బెదిరింపులు

- ఫేస్‌బుక్ పోస్ట్ ద్వారా ప్రధాని మోడీకి హెచ్చరికలు

**న్యూఢిల్లీ, జూలై4:** భారత ప్రధాని నరేంద్ర మోదీ త్వరలో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో సోషల్ విడియా వేదికగా బెదిరింపులు వచ్చాయి. మెల్‌బోర్న్ విట్స్ మోదీ పేరిట జరగనున్న ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాల ప్రమోషన్ కోసం ఉద్దేశించిన ఒక ఫేస్ బుక్ పోస్టుకు కామెంట్ రూపంలో నిందితులు ఈ బెదిరింపులకు దిగారు. అబూ ముస్తాఫా పేరిట ఉన్న అకౌంట్ నుంచి నిందితులు ఈ పోస్టు పెట్టారు. 'స్టేడియం రూఫ్‌టాప్‌ను మసేస్తే మంచిది. ఈ కార్యక్రమానికి మోదీ రావడమంటే మృత్యువు కోసం వస్తున్నట్టే' అని కామెంట్ చేశారు. ఈ ఘటనపై ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీసులు ఇప్పటికే రంగంలోకి దిగారు. ఏ ఐపీ అడ్రస్ నుంచి ఈ పోస్టు వచ్చిందో గుర్తించారు. అయితే, ఈ ఉదంతంలో ఎవరినైనా అరెస్టు చేశారా? లేదా? అనేది ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటనను తీవ్రంగా పరగణిస్తున్నామని ఆస్ట్రేలియా అధికారులు తెలిపారు. పలు దర్యాప్తు సంస్థలు ఈ ఘటనపై వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాయి. ఇక ప్రధాని మోదీ జులై 8'10 మధ్య ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. జులై 9న మెల్‌బోర్న్ విట్స్ మోదీ ఈవెంట్‌లో పాల్గొంటారు. ఈ పర్యటన సందర్భంగా ఆస్ట్రేలియా'ఇండియా వార్షిక సమావేశంలో కూడా మోదీ పాల్గొంటారు. ఈ సమావేశాల గురించి ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ప్రకటించారు. భారత్ ఆస్ట్రేలియాకు గొప్ప వ్యూహాత్మక, ఆర్థిక భాగస్వామి అని అన్నారు.

# ఉల్లి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

- ఉల్లి కనీస మద్దతు ధర 13శాతం మేర పెంపు

**న్యూఢిల్లీ, జూలై4:** ఉల్లి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉల్లి కనీస మద్దతు ధరను 13 శాతం మేర పెంచింది. తాజా పెంపుతో క్వింటాలు ఉల్లి ధర రూ.1,875 నుంచి రూ.2,125కు పెరిగింది. ఉల్లి సేకరణను పెంచేందుకు, రైతులకు లాభం చేకూర్చేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ పెంపు తక్షణం అమల్లోకి వస్తుందంటూ తాజాగా ప్రకటన విడుదల చేసింది. ఈ సీజన్‌లో కేంద్రం ఉల్లి ధరను పలుమార్లు పెంచింది. ఉల్లి బఫర్ స్టాక్ సేకరణ మందకొడిగా సాగుతున్న నేపథ్యంలో కేంద్రం ఉల్లి కనీస మద్దతు ధరను పలుమార్లు పెంచింది. జాతీయ విడియా కథనాల ప్రకారం, జూన్ 1 నాటికి కేవలం 2 వేల టన్నుల ఉల్లినే ప్రభుత్వం సేకరించగలిగింది. దీంతో, పలుమార్లు ధరలను పెంచింది. ఉల్లి ధర కేజీకి రూ.12.7 నుంచి రూ.15.80కు పెంచుతూ మే 22న ఆదేశాలు జారీ చేసింది.

# నాడు మిడ్జిల్‌లో నాటిన మొక్క..
# ఇవాళ మహావృక్షమైంది





(మొదటి పేజీ తరువాయి)

పోటీ చేసిన నన్ను ఇక్కడి ప్రజలు అక్కున చేర్చుకున్నారు. నాది ఈ నియోజకవర్గం కాకపోయినా.. నమ్మకంతో గెలిపించారు. విరు నాపై పెట్టిన నమ్మకమే.. ఇవాళ నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిందని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు మండలాలు 2006లో డార్క్ మండలాలుగా ఉండేవి. నా రాజకీయ జీవితంలో కీలకమైన మిడ్జిల్ మండలానికి ఏదైనా చేయాల్సిన బాధ్యత నాపై ఉంది. ఈ మండలాన్ని దత్తత తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కోరుతున్నానని ప్రకటించారు. నేను ఏనాడూ పదవి, అధికారాన్ని దుర్వినియోగం చేయలేదు. వందేళ్లుగా కులగణన జరగలేదు. రాష్ట్రంలో కులగణన చేపట్టి దేశానికే దిక్సూచిగా నిలిచాం. దొర దురహంకారాన్ని మరోసారి బొందపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ కోసం పోరాడిన గద్దర్ అన్నను దొర గడీ ముందు గంటల కొద్దీ నిలబెట్టారు. రాష్ట్రంలో పదేళ్లపాటు పేదలకు సొంతింటి కల నెరవేరలేదు. ఈ ప్రభుత్వం గ్రామగ్రామాన ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి పేదల కలను సాకారం చేస్తోంది. రూ.70వేల కోట్ల అప్పు ఉన్న రాష్టాన్ని రూ.8.50 లక్షల కోట్ల అప్పుల స్థాయికి దిగజార్చారు. కేసీఆర్ ఏ గ్రామంలోనైనా డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చారా? మడెకరాల భూమి ఇచ్చారా? కోటి ఎకరాలకు నీరు ఇచ్చారా?ఇంటికో ఉద్యోగం ఇచ్చారా? అంటూ ప్రజలను ప్రశ్నించారు. ఇసుక దోపిడీకి అడ్డువచ్చిన నేరెళ్ల దళితులను లారీలతో తొక్కించారు. పదేళ్లు తన కుటుంబానికి, బంధువులకు తప్ప.. ఎవరికైనా ఉద్యోగాలు, పదవులు వచ్చాయా అని అన్నారు. కేసీఆర్ కుటుంబం దోపిడీలు, దొంగతనాలు మళ్లీ మొదలు కావడానికి ప్రజాపాలన పోవాలా? కేసీఆర్‌కు గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్ ఎలా వచ్చిందన్నారు. కేటీఆర్, కవిత, హరీశ్‌రావుకు రూ.వేల కోట్ల విలువైన భూములు, ఫామ్‌హౌస్‌లు ఎక్కడి నుంచి వచ్చాయని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మిడ్జిల్ డార్క్ మండల కాదు.. వెలుగు రేఖ అని నిరూపించాలన్నారు. 2006లో జెడ్పీటీసీగా తనపై పోటీ చేసిన రబ్బానీకి ప్రభుత్వ పదవి ఇస్తామని చెప్పారు. పేదల మధ్య పెరిగిన తనకు పేదల కష్టాలు, సమస్యలు తెలుసని అన్నారు. కానీ దొరలకు గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన ఉండదన్నారు. అన్ని గ్రామాల్లో సమస్యలు పరిష్కారమైతే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,ఎంపి మల్లు రవి, జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఊర్కొండపేటలో సిఎం పర్యటన

### పాత మిత్రులతో సరదాగా గడిపిన రేవంత్

నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండపేటలో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి.. అక్కడి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 20 ఏళ్ల క్రితం మిడ్జిల్ జడ్పీటీసీగా రేవంత్‌రెడ్డి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైన సంగతి తెలిసిందే. జడ్పీటీసీగా తన విజయానికి సహకరించిన వారిని సీఎం కలిశారు. అనుచరులు, జిల్లా నేతలతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. తన రాజకీయ అనుచరులను ఆత్మీయంగా పలకరించారు. మిత్రులతో కలిసి ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డితో ఉన్న అనుబంధాన్ని పలువురు గుర్తు చేసుకున్నారు.

# ప్రజానాయకుడు రేవంత్



తనను ఆదరించిన ప్రజల దీవన పొందాలని, వారికి కృతజ్ఞతలు తెలపాలని వచ్చిన సిఎం రేవంత్ రెడ్డిది పెద్ద మనసని డిప్యూటి సిఎం భట్టి విక్రామర్క అన్నారు. ప్రజలకు సేవ చేయాలన్న తపన, పేదలను ఆదుకోవాలన్న ఆకాంక్ష రేవంత్ రెడ్డిలో ఉన్నాయని అన్నారు. రేవంత్‌ను దగ్గరగా చూసిన వ్యక్తిగా ఆయనలో ఉదాత్తమైన ఆశయాలు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా మిడ్జిల్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. రెండు దశాబ్దాల క్రితం తనను జడ్పీటీసీగా దీవించిన ఈ ప్రాంత ప్రజల చెంతకు, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా మారి కృతజ్ఞతలు చెప్పుకోవడానికి రావడం రేవంత్ రెడ్డి ఉన్నతమైన సంస్కారానికి నిదర్శనమని కొనియాడారు. కేవలం అధికారుల సలహాలకే పరిమితం కాకుండా, పేదోడి కష్టాలు స్వయంగా తెలిసిన నాయకుడిగా రేవంత్ రెడ్డి క్షేత్రస్థాయిలో అద్భుతమైన ప్రజాపాలన అందిస్తున్నారని, ప్రకృతి కూడా ఆశీర్వదించేంత మంచి సంకల్పంతో ఆయన నిరంతరం ప్రజల కోసమే పరితపిస్తున్నారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆకలి లేని సమాజమే లక్ష్యంగా కోటి పదిహేను లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని, అలాగే 27 లక్షల మంది విద్యార్థులకు పాఠశాలల్లో పౌష్టికాహారం అందించడం ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధతను చాటుతోందని భట్టి విక్రమార్క వివరించారు. నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇళ్లు, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం అక్కాచెల్లెమ్మలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ ప్రజా సంక్షేమమే అజెండాగా ఈ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గత పాలకుల హయాంలో నిరంతరం భయంతో బతికిన తెలంగాణ ప్రజలకు, నేడు నిజమైన స్వేచ్ఛా స్వతంత్ర జీవనాన్ని ప్రసాదించిన ధీశాలి రేవంత్ రెడ్డి అని డిప్యూటీ సీఎం కొనియాడారు.

# వర్షాభావ జిల్లాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించండి

- ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలను సిద్ధం చేయండి
- రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించండి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ సంజయ్ జాజు

**హైదరాబాద్, జూలై4 (వార్త వేదిక సూర్య):**

తక్కువ వర్షపాతం నమోదైన జిల్లాల అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లు సిఎస్ సంజయ్ జాజు ఆదేశించారు. వర్షభావ పరిస్థితులను అధిగమించేందుకు జిల్లాల వారీగా ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలను తక్షణమే సిద్ధం చేయాలని, దీనివల్ల రైతులకు ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయం, ఆరోగ్యం, సురక్షిత తాగునీరు, విద్యా శాఖల పురోగతిపై సుదీర్ఘంగా సవిక్షించిన ఆయన, రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరా జరిగేలా గట్టి నిఘా ఉంచాలని, పంటల వైవిధ్యం పై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఇదే సమయంలో కాలానుగుణ వ్యాధుల నివారణకు వివిధ శాఖల మధ్య సమన్వయం తప్పనిసరని సీఎస్ స్పష్టం చేశారు. పారిశుధ్యం, దోమల నియంత్రణపై ప్రత్యేక చర్యలు చేపడుతూనే, వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని, విద్యుత్ సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. గ్రావిణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా కొరత లేకుండా సురక్షిత తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని కలెక్టర్లను ఆదేశించారు. విద్యా శాఖకు సంబంధించి, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన వంటశాలలకు అనువైన స్థలాలను గుర్తించి, అక్కడ మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేయాలన్నారు. ఈ ప్రాధాన్యతా అంశాలన్నింటినీ కలెక్టర్లు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, నిరంతర సవిక్షలు జరపాలని సీఎస్ సంజయ్ జాజు ఆదేశించారు.

# ఇంధన సంక్షోభం నుంచి గట్టెక్కాం..

**జయపుర, జులై4:** పశ్చిమాసియా సంక్షోభం వేళ దేశంలో ఇంధన సంక్షోభాన్ని విజయవంతం ఎదుర్కొన్నట్లు ప్రధాని మోడీ అన్నారు. ప్రజలను భయపెట్టే ప్రయత్నాలు జరిగాయి. రాజకీయాలు చేశారు. కానీ వారి కుట్రలు ఫలించలేదు. కొన్ని చిన్న చిన్న ఇబ్బందులు తప్ప దేశంలో ఎక్కడా ఇంధన సరఫరా ఆగలేదఅని అన్నారు. శనివారం రాజస్థాన్‌లోని బాలోత్రా జిల్లా పచ్‌పద్రాలో దేశంలోని తొలి గ్రీన్‌ఫీల్డ్ సమగ్ర రిఫైనరీ'పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను మోడీ ప్రారంభించారు. సుమారు రూ.1.06 లక్షల కోట్ల విలువైన పెట్రోకెమికల్స్, రైల్వేలు, రహదారులు, మెట్రో, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ ప్రసార ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. దేశ ఇంధన భద్రత, పశ్చిమాసియా యుద్ధం సమయంలో భారత్ ఎదుర్కొన్న సవాళ్లు, వాటిని అధిగమించిన విధానంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియా యుద్ధం కారణంగా ప్రపంచ ఇంధన మార్కెట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని ప్రధాని తెలిపారు. ఈ సమయంలో భారత్‌లో ఇంధన కొరత వస్తుందని కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ప్రతిపక్షాలను ఉద్దేశించి ఆరోపించారు. ఏప్రిల్ నుంచి జూన్ మధ్యకాలంలో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భారీగా పెరగడంతో ప్రభుత్వ చమురు మార్కెటింగ్ సంస్థలు రూ.75 వేల కోట్లకు పైగా నష్టాన్ని భరించాయని తెలిపారు. ప్రజలపై భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం లీటరుకు రూ.10 ఎక్సైజ్ సుంకాన్ని కూడా తగ్గించిందని పేర్కొన్నారు. భారత్‌కు పెద్దగా చమురు నిల్వలు లేవని గుర్తుచేసిన ప్రధాని.. యుద్ధం సమయంలో ముడి చమురు ధర బ్యారెల్‌కు 70 డాలర్ల నుంచి 120 డాలర్లకు పెరిగిందన్నారు. కొన్ని దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు 40'50 శాతం పెరగడమే కాకుండా రేషన్ విధానం కూడా అమలు చేశారని చెప్పారు. అయితే భారత్‌లో మాత్రం ఒక్క రోజు కూడా ఇంధన కొరత తలెత్తలేదని స్పష్టం చేశారు. సంక్షోభానికి ముందు భారత్ కేవలం 25'26 దేశాల నుంచే ఇంధనం దిగుమతి చేసుకునేదని.. కానీ యుద్ధం ప్రారంభమైన తర్వాత భారత దౌత్యపరమైన ప్రయత్నాల వల్ల 40కిపైగా దేశాల నుంచి చమురు, ఇంధనం దిగుమతి చేసుకున్నామని ప్రధాని వెల్లడించారు. దేశ ప్రయోజనాలు, ప్రజల సంక్షేమమే భారత్‌కు అత్యంత ప్రాధాన్యం అనే సందేశాన్ని ప్రపంచానికి ఇచ్చామని అన్నారు. భారత్‌కు అవసరమైన ఎల్పీజీలో దాదాపు 60 శాతం దిగుమతుల ద్వారానే వచ్చేదని.. అందులో 90 శాతం హార్ముజ్ జలసంధి మార్గంలో గల్ఫ్ దేశాల నుంచే వచ్చేదని తెలిపారు. యుద్ధం కారణంగా సరఫరా దాదాపు నిలిచిపోయిన సమయంలో రిఫైనరీల సామర్థ్యాన్ని వినియోగించి కేవలం ఏడు రోజుల్లోనే దేశీయ ఎల్పీజీ ఉత్పత్తిని 35 వేల మెట్రిక్ టన్నుల నుంచి 54 వేల మెట్రిక్ టన్నులకు పెంచామని చెప్పారు. ఇప్పటివరకు ఎల్పీజీ ఉత్పత్తి చేయని కొన్ని రిఫైనరీలను కూడా ఈ అవసరానికి అనుగుణంగా మార్చినట్లు తెలిపారు.దేశవ్యాప్తంగా పైప్ ద్వారా సహజ వాయువు కనెక్షన్లను వేగంగా విస్తరించామని, 11 లక్షలకు పైగా కుటుంబాలకు కొత్త పీఎన్‌జీ కనెక్షన్లు అందించామని ప్రధాని వెల్లడించారు.మార్కెట్ అంచనాల ప్రకారం గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ ధర రూ.2,000 వరకు చేరే అవకాశం ఉన్నప్పటికీ.. ప్రస్తుతం రూ.950లోపే అందిస్తున్నామని పేర్కొన్నారు. పశ్చిమాసియా యుద్ధం 21వ శతాబ్దంలోనే అతి పెద్ద ఇంధన సంక్షోభానికి కారణమైందన్నారు. సమస్యను ముందుగానే అంచనా వేసి సరైన నిర్ణయాలు తీసుకున్నాం. దేశ వనరులను సమర్థంగా వినియోగించాం. దౌత్య శక్తిని సానుకూలంగా ఉపయోగించాం. అందుకే భారత్ ఈ సంక్షోభాన్ని విజయవంతంగా అధిగమించిందని చెప్పారు. ఇర పచ్‌పద్రా రిఫైనరీతో భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద రిఫైనింగ్ దేశంగా మరింత బలోపేతమవుతోందని ప్రధాని తెలిపారు. ఈ సమగ్ర రిఫైనరీకి ఏడాదికి 2.4 మిలియన్ మెట్రిక్ టన్నుల పెట్రోకెమికల్ ఉత్పత్తి సామర్థ్యం ఉందన్నారు. ఇది దేశ ఇంధన భద్రతను పెంచడంతో పాటు పెట్రోకెమికల్ రంగంలో స్వయం సమృద్ధికి దోహదపడుతుందని.. వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. అదనంగా జైపూర్ మెట్రో రెండో దశ, రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, బికానేర్ సోలార్ పార్కులు, విద్యుత్ ప్రసార లైన్లు సహా పలు అభివృద్ధి ప్రాజెక్టులను కూడా ప్రధాని దేశానికి అంకితం చేశారు.

# అభివృద్ధి కార్యక్రమాల్లో వేగం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పేదల సొంతింటి కలను నెరవేర్చాలన్న సంకల్పంతో గ్రావిణ ప్రాంతాలలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవంతమైంది. ఇది దేశానికే ఆదర్శంగా నిలిచింది. ఇదే స్ఫూర్తిని క్యూర్ పరిధిలో చేపట్టబోయే అఫర్డబుల్ ఎలఐజి అర్బన్ హౌసింగ్‌పై కూడా చూపించాలన్నారు. క్యూర్ పరిధిలో పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా నియోజకవర్గాన్ని యనిట్‌గా తీసుకొని పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు సవిపంలో ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆలోచనల మేరకు రెవెన్యూ, హౌసింగ్ విభాగాల అధికారులు సమిష్టిగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వీలైనంత త్వరితగతిన పేదలకు ఇళ్లు అందించే విధంగా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఇప్పటికే ఖరారైన స్థలాలలో పొజిషన్ తీసుకొని ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన కార్యాచరణను వేగవంతంగా రూపొందించాలి. ఇంకా కొన్ని నియోజకవర్గాలలో స్థలాలను గుర్తించి తక్షణమే ఖరారు చేయాలి. క్యూర్ పరిధిలోని 26 నియోజకవర్గాలకు గాను ప్రతి నియోజకవర్గంలో తొలి విడతలో 500 ఇళ్లు నిర్మిస్తున్నాం. ఈ ఇళ్లకు సంబంధించి టెండర్లను వీలైనంత త్వరలో ఖరారు చేస్తాం అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పది ఆర్డీవో, 107 తహశీల్దార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్‌కు సంబంధించి రెండు డిఐజి , నాలుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్ 52 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నాం. ఈ భవనాలన్నీ ఒకే డిజైన్‌లో ఉంటాయన్నారు. ఈ భవనాలన్నీ ఒకే నమనాలో, ఆధునిక సదుపాయాలతో, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా నిర్మిస్తున్నాం. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ఆదా, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో సోలార్ పార్కింగ్ సదుపాయాలు కల్పిస్తాం' అని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్యదర్శి వి.పి. గౌతమ్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# భట్టి గోబెల్స్ ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం అప్పు రూ.4.14 లక్షల కోట్లు మాత్రమే. కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి పథకాలను కేసీఆర్ అమలు చేశారు. నిధులు లేవని కేసీఆర్ ఏనాడూ సంక్షేమ పథకాలను ఆపలేదు. ఎన్నో చేస్తామని ఆనాడు కాంగ్రెస్ నేతలు బాండ్లు రాసిచ్చారు. కాంగ్రెస్ నేతల అనుభవం స్కామ్‌లు చేసేందుకే ఉపయోగపడుతోందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర అప్పులపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అసత్యాలు చెబుతున్నారని, హావిల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని హరీశ్ రావు అన్నారు. రాష్ట్రంలో లేని అప్పులను ఉన్నట్టుగా చూపిస్తూ కాంగ్రెస్ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం ఎదుర్కొంటున్న వైఫల్యాల నుంచి, తమపై జరుగుతున్న డ్యామేజ్ నుంచి తప్పించుకునేందుకే భట్టి విక్రమార్క ఇప్పుడు కొత్త డ్రామాలకు తెరలేపారని, అందులో భాగమే ఇలా మాట్లాడుతున్నారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ప్రజలను ఆకట్టుకోవడానికి కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా హావిలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయలేక చేతులెత్తేస్తూ ఇలాంటి కుంటిసాకులను చెబుతున్నారు. ప్రజలను నమ్మించి ఓట్లు రాబట్టుకునేందుకే ఆనాడు గ్యారంటీ కార్డులు పంచారు. తీరా ఇప్పుడు వాటిని అమలు చేయాల్సి వచ్చేసరికి రోజుకో మాట, పూటకో సాకు చెబుతూ కాలయాపన చేస్తున్నారు. కాంగ్రెస్ నేతలు కోపంతో ఊగిపోయినంత మాత్రాన వాస్తవాలు మారిపోవు. ఇచ్చిన హావిల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే కాంగ్రెస్ ఈ విధమైన రాజకీయ ఎత్తుగడలు వేస్తోందని అన్నారు.

# 61ఏళ్ల నిరీక్షణకు తెర

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. 61 సంవత్సరాలుగా పరిష్కారం కాకుండా గ్రామస్థువేధిస్తున్న భూ సమస్యను సమగ్ర రికార్డు పరిశీ, వివిధ కోణాల్లో అధ్యయనం చేసి పరిష్కరించినట్లు తెలిపారు. అడవి పొరంబోకు భూమిని అసైన్డ్ వేస్ట్ డ్రై భూమిగా మార్చేందుకు బినెట్ ఆమోదం తీసుకుని రైతుల:5 భూముఅందించినట్లు చెప్పారు.పేదల:5 పట్టా పంపిణీ సంతోషంగా ఉందిరైతు పక్షాన న్యాయం ఉండటంతోనే ఈ సమస్యను పరిష్కరించగలిగామని పేర్కొన్న సీఎం, 322 మంది రైతుల:5 460.19 ఎకరా భూమిని పట్టా రూపంలో ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశా పట్ల ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనమని చెప్పారు. కంగుంది కోట సాక్షిగా రైతుల:5 పట్టాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో అనేక రెవెన్యూ, భూ సమస్యఉన్నాయని, ఇటీవ శెట్టిపల్లి భూ సమస్యను పరిష్కరించడం ద్వారా ప్రభుత్వానికి 90 ఎకరా భూమి దక్కడంతో పాటు రైతులకు న్యాయం జరిగిందన్నారు. వట్టిచెరురు గ్రామంలో వంద ఏళ్లుగా కొనసాగుతున్న భూ సమస్యను డా పరిష్కరించామని, ఇప్పుడు కంగుంది సమస్యకు డా శాశ్వత పరిష్కారం చూపినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న భూ వివాదా పరిష్కారానికి మరో ఏడాది సమయం పట్టే అవకాశముందని పేర్కొన్నారు. గూండాయిజానికి తావులేదుగత ప్రభుత్వ హయాంలో అనేక భూ వివాదాసృష్టించారని ఆరోపించిన సీఎం, ప్రజ పట్టాదార్ పాస్ పుస్తకాలపై గత పాలకుల పార్టీ నేత ఫొటో ముద్రించారని విమర్శించారు. వాటిని తొల:0చి రాజముద్రతో కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు అందజేశామని చెప్పారు. భూవివాదాల పరిష్కారంలో ఓపికతో వ్యవహరించి అన్ని రికార్డుపరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజ భూములకు భద్రత కల్పించేందుకు సాంతికతను వినియోగిస్తున్నామని తెలిపారు. కుటుంబ ఆస్తి వివాదా కారణంగా డా అనేక భూము వివాదాస్పదమవుతున్నాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రు, సోదరీమణు హక్కుగౌరవించాల:93 సూచించారు. రౌడీయిజం, గుండాయిజానికి రాష్ట్రంలో తావులేదని స్పష్టం చేసిన ఆయన, పెట్టుబడుఆకర్షిస్తూ పరిశ్రమతీసుకొస్తున్నామని, కుప్పంలోనే ఉపాధి అవకాశాకల్పిస్తామని చెప్పారు. భవిష్యత్తులో కుప్పాన్ని టూరిజం ంద్రంగా అభివృద్ధి చేసి మరిన్ని ఉద్యోగ అవకాశాసృష్టిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.అభివృద్ధిని ఆపలేరు... అడ్డుకోలేరు'కుప్పం ప్రజంతా సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్య మివ్వాల: సీఎం అన్నారు. పెట్రోల్, డీజిల్ వినియోగం బదుసోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా ఈ సైకిళ్లు, ఈ వెహికల్స్ వినియోగం పెంచాల: సూచించారు. నెట్ జీరో విధానంలో స్వచ్ఛ కుప్పం–స్వర్ణ కుప్పం సాధించాల: పిపు నిచ్చారు. డ్వాక్రా మహిళపారిశ్రామిక వేత్తగా ప్రోత్సహిస్తున్నామని అన్నారు.






## మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజుకి ఘన నివాళి

### అల్లూరి విగ్రహానికి భట్టి విక్రమార్క పూలమాలలు

### మల్కాజిగిరి పోలీసులకు అంబులెన్స్ అందజేత

హైదరాబాద్, జూలై 4 ( వార్తా వేదిక సూర్య )

భారత స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ట్యాంక్‌బండ్‌లోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి కూడా పాల్గొని అల్లూరి దేశభక్తి, త్యాగస్ఫూర్తిని స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో అల్లూరి సీతారామరాజు పోషించిన పాత్ర చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువత దేశభక్తి, ధైర్యసాహసాలు, ప్రజాసేవా స్ఫూర్తిని అల్లూరి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని క్షత్రియ సేవా సమితి బహుకరించిన అంబులెన్స్‌ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ అధికారులకు అందజేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సకాలంలో వైద్యసేవలు అందించేందుకు ఈ అంబులెన్స్ ఉపయోగపడుతుందని తెలిపారు.

సమాజ సేవలో భాగస్వామ్యమవుతున్న స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వంతో పాటు సేవా సంస్థలు కూడా ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం సమాజానికి మేలు చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, క్షత్రియ సేవా సమితి ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అప్పులపై ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది: హరీశ్‌రావు

### బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పు రూ.4.17 లక్షల కోట్లేనని పునరుద్ఘాటింపు

### తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి మీడియా సమావేశం

హైదరాబాద్, జూలై 4 ( వార్తా వేదిక సూర్య ):





రాష్ట్ర అప్పుల విషయంలో ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభ ఉపనేత హరీశ్‌రావు ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అప్పులపై అబద్ధాలు, అర్ధసత్యాలు చెబుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ. 4.17 లక్షల కోట్లేనని, ఇందుకు శ్వేతపత్రం, కాగ్ నివేదికలు, బడ్జెట్ పత్రాలు, ఆర్బీఐ గణాంకాలే ఆధారమని పేర్కొన్నారు.

ప్రభుత్వం 2014కు ముందు ఉన్న రుణాలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న అప్పులను కూడా బీఆర్ఎస్ ఖాతాలో వేసి రూ. 8.21 లక్షల కోట్లుగా ప్రచారం చేస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. అసెంబ్లీలో చెప్పిన లెక్కలకే తాను ఇప్పటికీ కట్టుబడి ఉన్నానని, ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. ప్రభుత్వం పూటకో మాట, వేదికకో లెక్క చెబుతోందని, శ్వేతపత్రం, అసెంబ్లీ, మీడియా సమావేశాల్లో వేర్వేరు గణాంకాలు వెల్లడిస్తోందని విమర్శించారు.

ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీల అమలులో వైఫల్యాన్ని కప్పిపుచ్చేందుకే అప్పుల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో తీసుకున్న రుణాలతో కాళేశ్వరం, మిషన్ భగీరథ, సీతారామ, పాలమూరు-రంగారెడ్డి, దేవాదుల వంటి ప్రాజెక్టులతో పాటు రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, వైద్య కళాశాలలు, కలెక్టరేట్లు, అంబేద్కర్ సచివాలయం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. రాష్ట్ర స్థూల ఆర్థిక ఉత్పత్తి, తలసరి ఆదాయం గణనీయంగా పెరిగాయని చెప్పారు.

ప్రస్తుత ప్రభుత్వం అప్పుల కోసం బ్రోకర్లకు భారీ కమిషన్లు చెల్లిస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. టీజీఐఐసీ, హెచ్ఎండీఏ భూములను తనఖా పెట్టి వేల కోట్ల రుణాలు సమీకరిస్తూ కోట్ల రూపాయల బ్రోకరేజీ చెల్లిస్తున్నారని విమర్శించారు. సింగరేణిలో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్న కుంభకోణాలపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అప్పు రూ. 4.17 లక్షల కోట్లేనని మరోసారి స్పష్టం చేస్తూ, ఈ అంశంపై అసెంబ్లీలో గానీ, బహిరంగ వేదికపై గానీ చర్చకు సిద్ధమని హరీశ్‌రావు ప్రకటించారు.

# నీతి ఆయోగ్ ప్రశంసలతో తెలంగాణ పర్యాటక రంగానికి జాతీయ ముద్ర

### దేశానికే ఆదర్శంగా తెలంగాణ సంస్కరణలు.. పెట్టుబడులకు అనుకూల విధానాలపై ప్రత్యేక ప్రస్తావన

### రాష్ట్రానికి దక్కిన గౌరవమిది: మంత్రి జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్, జూలై 4 ( వార్తా వేదిక సూర్య )

పర్యాటక, ఆతిథ్య రంగాల అభివృద్ధిలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణలకు నీతి ఆయోగ్ ప్రశంసలు దక్కడం రాష్ట్రానికి జాతీయ స్థాయిలో లభించిన గుర్తింపని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. నీతి ఆయోగ్ తాజాగా విడుదల చేసిన 'అన్‌లాకింగ్ గ్రోత్ ఇన్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ సెక్టార్' నివేదికలో తెలంగాణ పర్యాటక విధానాలు, పెట్టుబడిదారులకు అనుకూలంగా చేపట్టిన సంస్కరణలను ప్రత్యేకంగా ప్రస్తావించడం రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు దక్కిన విశ్వసనీయతకు నిదర్శనమని ఆయన అన్నారు.

పర్యాటక రంగంలో పెట్టుబడులను ఆకర్షించే దిశగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయని, ముఖ్యంగా వ్యాపార సౌలభ్యం కల్పించే సంస్కరణలను ఇతర రాష్ట్రాలు కూడా పరిశీలించాలని నీతి ఆయోగ్ సూచించడం విశేషమని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పారదర్శక విధానాల ఫలితంగానే ఈ గుర్తింపు సాధ్యమైందన్నారు.

హోటళ్ల నిర్మాణ అనుమతుల ప్రక్రియను సులభతరం చేయడం, భూమి వినియోగంలో వెసులుబాటు కల్పించడం, ఫ్లోర్ ఏరియా రేషియో పెంపు, పార్కింగ్ నిబంధనల సరళీకరణ, సింగిల్ విండో వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పించడం వంటి చర్యలు పర్యాటక రంగంలో కొత్త అవకాశాలకు దారి తీశాయని వివరించారు. ఈ సంస్కరణల కారణంగా దేశీయ, విదేశీ పెట్టుబడిదారుల్లో తెలంగాణపై విశ్వాసం మరింత పెరిగిందన్నారు.

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలులోకి వచ్చిన తెలంగాణ పర్యాటక విధానం--2025--2030 రాష్ట్ర పర్యాటక రంగానికి కొత్త ఊపునిచ్చిందని మంత్రి పేర్కొన్నారు. ఈ విధానం అమలుతో ఇప్పటికే వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు మార్గం సుగమమైందని, పర్యాటక మౌలిక సదుపాయాల విస్తరణతో పాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతున్నాయని చెప్పారు.

గతంలోనూ తెలంగాణ పర్యాటక రంగంలోని పలు వినూత్న కార్యక్రమాలు, పర్యాటక ప్రాంతాలకు నీతి ఆయోగ్ నివేదికల్లో స్థానం లభించిందని గుర్తు చేసిన మంత్రి, తాజాగా మరోసారి రాష్ట్రాన్ని ఆదర్శంగా పేర్కొనడం తెలంగాణ పర్యాటక రంగం సరైన దిశలో అభివృద్ధి చెందుతున్నదనే విషయాన్ని స్పష్టం చేస్తోందన్నారు.

ప్రపంచ స్థాయి పర్యాటక మౌలిక వసతుల కల్పన, పెట్టుబడిదారులకు మరింత అనుకూల విధానాల అమలు, కొత్త పర్యాటక కేంద్రాల అభివృద్ధి ద్వారా తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు.

# సీఎం రేవంత్‌కు మంత్రుల అభినందనలు



హైదరాబాద్, జూలై 4 ( వార్తా వేదిక సూర్య )

ప్రజా జీవితంలో విజయవంతంగా 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ప్రజా సేవ పట్ల ఆయన చూపుతున్న అంకితభావం, ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని సాగిస్తున్న పాలన మరింత విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

జడ్పీటీసీగా ప్రారంభమైన రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానం రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి చేరుకోవడం ఆయన పట్టుదల, ప్రజల పట్ల నిబద్ధత, నిరంతర కృషికి నిదర్శనమని మంత్రులు పేర్కొన్నారు. ప్రతి బాధ్యతను ప్రజాసేవకు వేదికగా మలుచుకుంటూ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న నాయకుడిగా ఆయన ఎదిగారని కొనియాడారు.

రాష్ట్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, సంక్షేమం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని వారు తెలిపారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, పేదలు, ఆదివాసీలు, గిరిజనులు, బలహీన వర్గాల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని అమలు చేస్తున్న పథకాలు తెలంగాణ అభివృద్ధికి కొత్త దిశను నిర్దేశిస్తున్నాయని పేర్కొన్నారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పాలన అందిస్తూ సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని మంత్రులు అభిప్రాయపడ్డారు. ప్రజాసేవలో రెండు దశాబ్దాల విజయవంతమైన ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేలా మరెన్నో విజయాలు సాధించాలని సీతక్క, పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.

# అభివృద్ధి పనులకు వేగం



### క్యూర్ పరిధిలో పట్టణ పేదలకు తొలి విడతగా 13 వేల ఇళ్లు

### రెవెన్యూ--రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు ఒకే నమూనాలో ఆధునిక భవనాలు

### అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష

హైదరాబాద్, జూలై 4 ( వార్తా వేదిక సూర్య ):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల అమలులో వేగం పెంచాలని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార--పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. క్యూర్ పరిధిలో చేపట్టనున్న పట్టణ పేదల గృహ నిర్మాణ పథకం, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల శాశ్వత భవనాల నిర్మాణంపై శనివారం సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో విజయవంతమైన ఇందిరమ్మ ఇళ్ల తరహాలోనే పట్టణ పేదలకు కూడా సొంతింటి కలను సాకారం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. క్యూర్ పరిధిలోని 26 నియోజకవర్గాల్లో తొలి విడతగా ప్రతి నియోజకవర్గానికి 500 చొప్పున మొత్తం 13 వేల ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. పేదల జీవనోపాధికి అంతరాయం కలగకుండా వారు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే గృహాలను నిర్మించేలా స్థలాలను ఖరారు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఇప్పటికే గుర్తించిన భూముల్లో త్వరగా స్వాధీనం తీసుకుని నిర్మాణ ప్రక్రియ ప్రారంభించడంతో పాటు మిగిలిన నియోజకవర్గాల్లో కూడా వెంటనే స్థలాల ఎంపిక పూర్తి చేయాలని సూచించారు.



గృహ నిర్మాణ పనులతో పాటు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల మౌలిక వసతుల బలోపేతంపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 10 ఆర్డీవో కార్యాలయాలు, 107 తహసీల్దార్ కార్యాలయాలు, స్టాంపులు--రిజిస్ట్రేషన్ల శాఖకు చెందిన రెండు డీఐజీ కార్యాలయాలు, నాలుగు జిల్లా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు, 52 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. అన్ని భవనాలు ఒకే నమూనాలో, ఆధునిక సౌకర్యాలతో, ప్రజలకు అనువుగా ఉండేలా రూపకల్పన చేస్తున్నామని చెప్పారు.

భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ పొదుపు, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ సోలార్ పార్కింగ్ వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యతల అమలులో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్, స్టాంపులు--రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు తదితర అధికారులు పాల్గొన్నారు.



## తెలంగాణ--విక్టోరియా భాగస్వామ్యానికి కొత్త ఊపు

### వాణిజ్యం, సాంకేతిక రంగాల్లో సహకార విస్తరణపై చర్చ

### మంత్రి శ్రీధర్ బాబుతో విక్టోరియా ప్రభుత్వ విప్ లీ టార్లామిస్ భేటీ

హైదరాబాద్, జూలై 4 ( వార్తా వేదిక సూర్య )

తెలంగాణను అంతర్జాతీయ పెట్టుబడులకు మరింత ఆకర్షణీయ గమ్యస్థానంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు వేసింది. ఆస్ట్రేలియాలోని విక్టోరియా రాష్ట్ర శాసనమండలి ప్రభుత్వ విప్ లీ టార్లామిస్ శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ--విక్టోరియా మధ్య వాణిజ్య, సాంకేతిక రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించే అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ఎమర్జింగ్ టెక్నాలజీలు, స్టార్టప్ వ్యవస్థ, విద్య, నైపుణ్యాభివృద్ధి, అధునాతన తయారీ పరిశ్రమలు, గేమింగ్, దృశ్య ప్రభావాలు, యానిమేషన్, వినోద రంగాల్లో పరస్పర సహకారాన్ని బలోపేతం చేయాలని ఇరువర్గాలు నిర్ణయించాయి. ఈ రంగాల్లో సంయుక్త కార్యక్రమాలు చేపట్టి పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాల మార్పిడికి మార్గం సుగమం చేయాలని అభిప్రాయపడ్డాయి.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతోందన్నారు. భవిష్యత్ సవాళ్లను దృష్టిలో ఉంచుకుని పారిశ్రామిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని, అంతర్జాతీయ భాగస్వామ్యాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. తెలంగాణ పారిశ్రామికాభివృద్ధికి అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా నిలిచిందని పేర్కొంటూ, విక్టోరియా పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలని కోరారు.

విక్టోరియా ప్రభుత్వ విప్ లీ టార్లామిస్ మాట్లాడుతూ.. తెలంగాణ వంటి ప్రగతిశీల రాష్ట్రంతో కలిసి పనిచేయడానికి తమ ప్రభుత్వం ఆసక్తిగా ఉందన్నారు. పరస్పర ప్రయోజనకరమైన రంగాలను గుర్తించి, సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతామని వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పాల్గొన్నారు.

## రైతు భరోసా జమలో రికార్డు

### ఐదు రోజుల్లో 67.45 లక్షల రైతులకు రూ.7,135.77 కోట్లు

### ఐదో విడతలో 5--6 ఎకరాల రైతులకు రూ.545.41 కోట్లు విడుదల

హైదరాబాద్, జూలై 4 ( వార్తా వేదిక సూర్య )

రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలులో రికార్డు సృష్టించిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. జూన్ 30న ప్రారంభించిన రైతు భరోసా నిధుల పంపిణీ కార్యక్రమంలో కేవలం ఐదు రోజుల్లోనే 67.45 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 7,135.77 కోట్లను నేరుగా జమ చేసినట్లు వెల్లడించారు. ఇచ్చిన హామీ మేరకు ప్రతి అర్హ రైతుకు రైతు భరోసా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

శనివారం రైతు భరోసా ఐదో విడత కింద 5 నుంచి 6 ఎకరాల వరకు సాగుభూమి కలిగిన రైతులకు నిధులు విడుదల చేశారు. ఈ విడతలో రాష్ట్రవ్యాప్తంగా 1.69 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 545.41 కోట్లను నేరుగా జమ చేసినట్లు మంత్రి తెలిపారు.

ఇప్పటికే తొలి నాలుగు విడతల్లో 4 ఎకరాల వరకు సాగుభూమి కలిగిన రైతులందరికీ రైతు భరోసా సాయం అందించామని, ఇప్పుడు 5 నుంచి 6 ఎకరాల రైతులకు కూడా నిధులు విడుదల చేసినట్లు మంత్రి వివరించారు. దీంతో ఇప్పటివరకు మొత్తం 67.45 లక్షల మంది రైతులకు రూ. 7,135.77 కోట్ల సాయాన్ని ప్రభుత్వం అందించినట్లు చెప్పారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతుల అభ్యున్నతి కోసం సంక్షేమ కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రైతులందరికీ పారదర్శకంగా, నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే సాయం జమ చేసే విధానాన్ని ప్రభుత్వం కొనసాగిస్తోందని స్పష్టం చేశారు.

## ప్రపంచ శాంతికి మోదీయే ఆశాకిరణం

### 'గ్లో పీస్' అంతర్జాతీయ సదస్సులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు

### ప్రపంచ శాంతి కోసం ప్రధానికి లక్ష పోస్టుకార్డుల ఉద్యమం

హైదరాబాద్, జూలై 4 ( వార్త వేదిక సూర్య )

ప్రస్తుత అంతర్జాతీయ సంక్షోభ పరిస్థితుల్లో ప్రపంచ శాంతి స్థాపనకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీయే ప్రపంచానికి ఆశాకిరణమని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు పేర్కొన్నారు. హైదరాబాద్ నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన 'గ్లో పీస్' అంతర్జాతీయ శాంతి సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, యుద్ధాలు మానవాళి మనుగడకు ముప్పుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలు శాంతి మార్గాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న యుద్ధాల వల్ల అమాయక ప్రజలు, చిన్నారులు ప్రాణాలు కోల్పోతుండటంతో పాటు భారీ మానవ, ఆర్థిక నష్టం జరుగుతోందని రాంచందర్‌రావు పేర్కొన్నారు. హిరోషిమా, నాగసాకి అణు విపత్తులను గుర్తు చేస్తూ.. ప్రస్తుత పరిస్థితుల్లో అణ్వాయుధ ముప్పు ప్రపంచానికే ప్రమాదకరంగా మారిందన్నారు. యుద్ధాలు ఎన్నటికీ సమస్యలకు పరిష్కారం కావని, శాంతి ద్వారానే శాశ్వత పరిష్కారం సాధ్యమని స్పష్టం చేశారు. ప్రపంచ నాయకుల్లో శాంతి దృక్పథం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. 'గ్లో పీస్' వంటి కార్యక్రమాలు యువతలో శాంతి భావనలను పెంపొందించేందుకు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. శాంతి అనేది దేశాల మధ్య మాత్రమే కాకుండా కుటుంబం, పాఠశాల, సమాజం నుంచే ప్రారంభం కావాలని సూచించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే శాంతి, సహనం, మానవతా విలువలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం చేపట్టిన ఈ కార్యక్రమం ప్రపంచానికి స్ఫూర్తిదాయక సందేశాన్ని అందిస్తోందని కొనియాడారు. ప్రపంచ శాంతి కోసం విద్యార్థుల భాగస్వామ్యంతో లక్ష పోస్టుకార్డులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి పంపే ఉద్యమానికి శ్రీకారం చుట్టినట్లు రాంచందర్‌రావు తెలిపారు. డిపిఎస్ నాచారం నుంచి సుమారు 20 వేల మంది విద్యార్థులు ఇందులో పాల్గొనగా, ఇతర పాఠశాలలను కలుపుకొని లక్ష పోస్టుకార్డులను పంపనున్నట్లు వెల్లడించారు. పాఠశాల స్థాయిలో ప్రారంభమైన ఈ ఉద్యమం దేశవ్యాప్తంగా, అంతర్జాతీయ స్థాయిలో శాంతి సందేశాన్ని విస్తరించే ప్రజా ఉద్యమంగా మారుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
ఆదివారం 05, జులై 2026
సంపుటి : 2 సంచిక : 46
Follow:

# మిడ్జిల్ నుంచే కాంగ్రెస్ విజయయాత్రకు శ్రీకారం

### : సీఎం రేవంత్

### 20 ఏళ్ల క్రితం ప్రజలు నాటిన మొక్కే నేడు ముఖ్యమంత్రిగా ఎదిగింది: కృతజ్ఞత సభలో భావోద్వేగ ప్రసంగం

హైదరాబాద్ జులై 4 ( వార్తా వేదిక సూర్య )

రెండుదశాబ్దాల క్రితం మిడ్జిల్ మండల ప్రజలు తీసుకున్న నిర్ణయమే తన రాజకీయ జీవితానికి బలమైన పునాదిగా నిలిచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 2006లో స్వతంత్ర అభ్యర్థిగా తనను గెలిపించి ప్రజలు నాటిన మొక్క నేడు మహావృక్షంగా ఎదిగి ముఖ్యమంత్రిగా మీ ముందున్నానని చెప్పారు. అదే రోజున 20 ఏళ్ల తర్వాత కృతజ్ఞత సభ నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు, మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి, ద్యాప గోపాల్ రెడ్డి వంటి మహానేతలను అందించిన నేల ఇదేనని గుర్తుచేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌తో పాటు ద్యాప గోపాల్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించడం గర్వకారణమన్నారు.



మిడ్జిల్, గట్టు మండలాలు ఒకప్పుడు డార్క్ మండలాలుగా ఉండేవని, చీకట్ల నుంచి వెలుగులోకి తీసుకురావాలన్న ప్రజల సంకల్పమే తనను ఈ స్థాయికి చేర్చిందన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఆ ప్రాంతాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడం తన బాధ్యత అని చెప్పారు. మిడ్జిల్ మండలాన్ని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దత్తత తీసుకుని సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని, కులగణన ద్వారా వందేళ్ల సమస్యకు పరిష్కార దిశగా అడుగు వేశామని తెలిపారు. గ్రామీణ సమస్యలు పరిష్కారమైతే రాష్ట్ర సమస్యలూ పరిష్కారమవుతాయని పేర్కొన్నారు.

గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన ముఖ్యమంత్రి, పదేళ్ల పాలనలో భారీ అప్పులు మిగిల్చి ప్రజలకు హామీలను అమలు చేయలేదని ఆరోపించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఉద్యోగాలు, దళితులకు మూడెకరాల భూమి, సాగునీటి హామీలు నెరవేర్చలేదన్నారు. ప్రజా ప్రభుత్వం మాత్రం రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని చెప్పారు. గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

మిడ్జిల్ మండల ప్రజలకు అవసరమైతే ప్రాణం ఇచ్చినా తక్కువేనని వ్యాఖ్యానించిన ముఖ్యమంత్రి, వలసల పాలమూరును అభివృద్ధి చేయడం తన బాధ్యత అని అన్నారు. 2034 వరకు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి ప్రజలు కృతజ్ఞత తెలపాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ విజయయాత్రకు మొదటి అడుగు మిడ్జిల్ మండలం నుంచే పడాలని ప్రజలను కోరారు.






## రోశయ్య విలువలే రాజకీయాలకు మార్గదర్శకం

### 93వ జయంతి సభలో ఘన నివాళులు.. గరికపాటికి సత్కారం.. కేఎస్ఆర్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ లోగో ఆవిష్కరణ

హైదరాబాద్, జులై 4 ( వార్తా వేదిక సూర్య )

మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య రాజకీయాల్లో నిజాయితీ, నిబద్ధత, ఆర్థిక క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచారని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, కొణిజేటి రోశయ్య మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించిన రోశయ్య 93వ జయంతి సభలో వారు పాల్గొని ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ ప్రవచనకర్త, పద్మశ్రీ గ్రహీత గరికపాటి నరసింహారావును ఘనంగా సత్కరించారు. అలాగే కేఎస్ఆర్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ లోగోను ఆవిష్కరించారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఐదు దశాబ్దాలకు పైగా ప్రజాజీవితంలో సేవలందించిన రోశయ్య శాసనసభ్యుడు, శాసన మండలి సభ్యుడు, ఆర్థిక శాఖ మంత్రి, ముఖ్యమంత్రి, తమిళనాడు గవర్నర్‌గా ప్రతి బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. ప్రజాధన వినియోగంలో క్రమశిక్షణ, పారదర్శకతకు ఆయన నిలువెత్తు నిదర్శనమని, ఆర్థిక క్రమశిక్షణే రాష్ట్ర అభివృద్ధికి పునాదని అన్నారు. రాజకీయ భేదాలకు అతీతంగా అందరి గౌరవాన్ని పొందిన నాయకుడిగా రోశయ్య చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు.

ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న రోజుల్లో తన రాజకీయ గురువు చొక్కారావుతో కలిసి రోశయ్యను పలుమార్లు కలిసే అవకాశం లభించిందని పొన్నం గుర్తుచేశారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో రోశయ్య ముఖ్యమంత్రిగా పనిచేశారని, అనంతరం తమిళనాడు గవర్నర్‌గా ఉన్నప్పుడు కూడా వివిధ సందర్భాల్లో ఆయనతో కలిసి పనిచేసే అవకాశం దక్కిందన్నారు. ప్రజాస్వామ్య విలువలు, సంయమనం, నిరాడంబర జీవనశైలి, ప్రజాసేవ పట్ల అంకితభావాన్ని నేటి రాజకీయ నాయకులు, యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే వినోద్, మాజీ మంత్రి టీజీ వెంకటేష్, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, ఐఏఎస్ అధికారి వాణి ప్రసాద్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.



## దొడ్డి కొమరయ్య ఆశలను సాధిస్తాం

### గోశిక కరుణాకర్ సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి

చౌటుప్పల్(వార్త వేదిక సూర్య )

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య ఆశయాలను, నేటి తరానికి చేరవేసి, నాటి సాధన కోసం నిరంతరం పోరాడుతామని సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అన్నారు. శనివారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీలోని సిపిఎం పార్టీ పట్టణ ఆఫీస్ నందు దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన అనంతరం మాట్లాడుతూ. భూస్వామ్య దోపిడి, సామాజిక, అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రాణత్యాగం చేసిన కొమరయ్య పోరాట స్ఫూర్తి నేటికీ ప్రజలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ప్రజల హక్కుల పరిరక్షణ, రైతులు, కార్మికులు, పేద ప్రజల సంక్షేమం కోసం సిపిఎం పార్టీ నిరంతరం ఉద్యమం చేస్తుందని తెలిపారు. కొమరయ్య ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, సిపిఎం నాయకులు బండారు నరసింహ, బత్తుల దాసు, బొడ్డు అంజిరెడ్డి, భావనల పెల్లి స్వామి, బొడ్డు రాజు, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, బత్తుల లక్ష్మయ్య. కొండే శ్రీశైలం.

## విశాలభారతిలో ఘనంగా వనమహోత్సవం

చౌటుప్పల్ జులై 4 వార్తా వేదిక సూర్య



చౌటుప్పల్ లోని విశాల భారతి హైస్కూల్లో ఘనంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 12వ వార్డ్ కౌన్సిలర్ పాక చిరంజీవి పాఠశాల కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి తో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి చిరంజీవి మాట్లాడుతూ ప్రకృతిని కాపాడితేనే మానవ మనుగడ సాధ్యమని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అశోక్ కుమార్, ప్రధానోపాధ్యాయులు ముత్యం శ్రీనివాస్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం చౌటుప్పల మండల కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య వర్ధంతి

చౌటుప్పల్(వార్త వేదిక సూర్య )



గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం చౌటుప్పల మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ చౌటుప్పల్ మండల కార్యదర్శి కొండే శ్రీశైలం దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాల వెయ్యడంజరిగింది అనంతరం నాయకులు మాట్లాడుతూ అమరజీవి దొడ్డి కొమరయ్య భూస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా అణగారిన ప్రజలకు అండగా నిలబడుతూ గుండాల తుపాకులకు గుళ్లకు నేలకొరిగి నారు వారి ఆశయాలని కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ రాష్ట్ర నాయకులు ఎండి పాష ప్రజానాట్యమండలి యాదాద్రి జిల్లా గౌరవ అధ్యక్షులు గోశిక కరుణాకర్ నాయకులు జిఎంపిఎస్ చౌటుప్పల మండల అధ్యక్షులు భీమన గోని బాలరాజ్ మండల ఉపాధ్యక్షులు గజ్జి పాండు మండల సహాయ కార్యదర్శి గడగోటి జంగయ్య నాయకులు భక్తుల దాసు బావుండ్లపల్లి స్వామి బొడ్డు అంజిరెడ్డి చప్పిడి శ్రీనివాస్ రెడ్డి కొండే రాజ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడే రేవంత్: భట్టి



### 20 ఏళ్ల రాజకీయ ప్రస్థాన సభలో సీఎం నాయకత్వాన్ని కొనియాడిన ఉపముఖ్యమంత్రి

హైదరాబాద్ జులై 4 (వార్త వేదిక సూర్య )

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నది నిజమైన ప్రజాపాలన అని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మిడ్జిల్‌లో సీఎం రేవంత్ రెడ్డి 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కృతజ్ఞత సభలో ఆయన మాట్లాడుతూ, అధికారుల నివేదికలకే పరిమితం కాకుండా ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను స్వయంగా తెలుసుకొని పరిష్కారాలు చూపే నాయకుడిగా రేవంత్ రెడ్డి నిలిచారని కొనియాడారు. జడ్పీటీసీ సభ్యుడిగా ప్రజల ఆశీర్వాదంతో రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన నాయకుడు, రెండు దశాబ్దాల తర్వాత అదే ప్రజల చెంతకు ముఖ్యమంత్రిగా వచ్చి కృతజ్ఞతలు చెప్పడం ఆయన సంస్కారానికి నిదర్శనమని పేర్కొన్నారు.

రాష్ట్రాన్ని సంక్షేమ బాటలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి నిర్ణయాలు పేదల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని భట్టి అన్నారు. రాష్ట్రంలోని కోటి పదిహేను లక్షల పేద, మధ్యతరగతి కుటుంబాలకు సన్నబియ్యం అందించి ఆకలి లేని తెలంగాణ నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు పౌష్టికాహారం, అల్పాహారం, పాలు, గుడ్డు అందించే కార్యక్రమం కూడా ప్రజల పట్ల ముఖ్యమంత్రి నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి వారి ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

గత ప్రభుత్వంలో పేదలకు ఇళ్లు ఇవ్వకుండా మోసం చేశారని ఆరోపించిన భట్టి, ప్రస్తుత ప్రభుత్వం ప్రతి పేదవాడికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తోందన్నారు. మహిళలకు ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. ప్రజల అవసరాలే పాలనకు కేంద్రబిందువుగా ఉండాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

సభ సందర్భంగా కురిసిన వర్షం ప్రకృతి సైతం రేవంత్ రెడ్డి సంకల్పాన్ని ఆశీర్వదించినట్లుగా అనిపించిందని భట్టి వ్యాఖ్యానించారు. మానవ సేవనే మాధవ సేవగా భావించి ప్రజల కోసం పనిచేస్తున్న నాయకత్వానికి ప్రకృతి కూడా సహకరిస్తుందని అన్నారు. గత పదేళ్లలో నెలకొన్న భయాందోళనల వాతావరణాన్ని తొలగించి తెలంగాణలో ప్రజాస్వామ్య వాతావరణాన్ని పునరుద్ధరించామని చెప్పారు. ప్రజలు, ఉద్యోగులు, అధికారులు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు వ్యక్తం చేసే పరిస్థితిని ప్రస్తుత ప్రభుత్వం కల్పించిందని పేర్కొన్నారు.

## సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

జులై 4 వార్తా వేదిక సూర్య

ప్రభుత్వ అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి లోకి రావాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. చౌటుప్పల్ మండలంలోని స్థానిక రైతు వేదికలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జాతీయ పత్తి ఉత్పాదకత మిషన్ లో భాగంగా రైతులకు ఉచితంగా పత్తి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ పత్తి విత్తనాలను రైతులు దగ్గర పంట పద్ధతిలో విత్తనాలు విత్తుకోవాలి. . మొక్కలు ఎత్తు పెరగకుండా ఉండడానికి మెపి క్వాట్ క్లోరైడ్ను పిచికారి చేసుకోవాలి. మిగిలిన అన్ని పద్ధతులు కూడా సాధారణ పత్తి సాగులో లాగానే ఉంటాయి అని మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని



కోరారు. గౌరవ పీఏసీఎస్ చైర్మన్ చింతలదామోదర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ అధికారి మరియు విస్తరణాధికారులు అధికారుల సేవలను ప్రతి ఒక్క రైతు తప్పక వినియోగించుకొని సాంకేతిక సలహాలను తీసుకొని తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను గడించాలని కోరారు. గౌరవ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇంద్రసేనరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పత్తి విత్తనాలను మరియు కంది విత్తనాలను సబ్సిడీలో అందిస్తుంది మరియు ఈ వర్ష భావ పరిస్థితులను అనుకూలంగా జులై 15 వరకు ఆరుతడి పంటల విత్తనాలను కూడా ప్రభుత్వం అందుబాటులోకి తెస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంజయ్య మున్సిపల్ కౌన్సిలర్ రాకేష్ రెడ్డి ఏఈవోలు మరియు రైతులు పాల్గొన్నారు.



## తెలంగాణ సాయుధ పోరాట తొలి వీరుడు దొడ్డి కొమురయ్య ఘన నివాళి

మహబూబ్ నగర్ జులై 4 (వార్తా వేదిక సూర్య ) :

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి శ్రీ దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ హరిప్రియ,అలాగే మహబూబ్‌నగర్ నగర మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ పాల్గొని, దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నిర్వహించారు.

భూస్వామ్య వ్యవస్థపై మరియు వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా ఆయన చేసిన వీరోచిత పోరాటాన్ని, ఆయన చేసిన ప్రాణత్యాగాన్ని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ స్మరించుకున్నారు. తెలంగాణ సమాజానికి ఆయన అందించిన స్ఫూర్తి చిరస్మరణీయమైనదని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల కార్పొరేటర్లు,పార్టీ నాయకులు,కార్యకర్తలు వివిధ సంఘాల సభ్యులు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగొండ 2వ డివిజన్ శ్రీనగర్ కాలనీలో స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకున్న మేయర్

మహబూబ్ నగర్ జులై 4 (వార్తా వేదిక సూర్య ) :

మహబూబ్ నగర్ జిల్లాలో ఏనుగొండ 2వ డివిజన్ శ్రీనగర్ కాలనీలో పాల్గొని స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకున్న మేయర్ గుమ్మల మమత కాలనీ వాసులతో ముఖాముఖి మాట్లాడి వారి ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, త్రాగునీరు తదితర మౌలిక సదుపాయాలకు సంబంధించిన పలు వార్డు సమస్యలను కాలనీ ప్రజలు మేయర్ దృష్టికి తెలియజేశారు.?కాలనీలో నెలకొన్న సమస్యలన్నింటినీ



అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించి, మెరుగైన వసతులు కల్పిస్తామని మేయర్ ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. ?ఈ కార్యక్రమంలో డివిజన్ వార్డ్ ఆఫీసర్ శ్రీ శంకర్, స్థానిక నాయకులు మరియు శ్రీనగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్కు క్రియేటివ్ పాఠశాల యాజమాన్యం మైక్ సెట్ బహుకరణ

చౌటుప్పల్ జులై 4 వార్తా వేదిక సూర్య



చౌటుప్పల్ బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ట్రినిటీ స్కూల్ యాజమాన్యం మైక్ సెట్ ను చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ చేతుల మీదుగా శనివారం ఆర్టీసీ కంట్రోలర్ ఆనందరావు అందజేశారు ఈ సందర్భంగా సిఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ ప్రయాణికులకు బస్సు వేళలు తెలుపుటకు మైక్ సెట్ బహుకరించిన స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల చైర్మన్ కే వి బి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## చండూరులో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

చౌటుప్పల్ జులై 4 వార్తా వేదిక సూర్య



చండూరులోని వాటర్ ట్యాంకు దగ్గర బస్ షెల్టర్ లేక ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నాడు. శనివారం చండూరు సిపిఎం చండూరు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల కేంద్రంలో సిసి రోడ్లు, డ్రైనేజీ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. మర్రిగూడ పోయే ప్రధాన రహదారి పక్కన చండూర్ హైస్కూల్ దగ్గర బస్సు సెల్టరు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. చండూరులో న్యాయస్థానం లేక ప్రజలు నల్లగొండకు పోవాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే చండూరులో మున్సిప్ కోర్టు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. వీధిలైట్లు, సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీలు ఏర్పాటు చేయాలన్నారు. చండూరు లోని అంగడిపేటలో రోడ్డు విస్తరణ పనులు నిర్లక్ష్యంగా జరుగుతున్నాయని, ఆలస్యంగా రోడ్డు పనులు జరగడం వలన ప్రజలకు అసౌకర్యంగా ఉందన్నారు. అంగడిపేటలోని ఆశా వర్కర్ పోస్టు వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య, వెంకటేశం, లింగయ్య, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ స్టేషన్ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం

వార్తా వేదిక సూర్య దినపత్రిక --- ( కొల్లాపూర్ )

వనపర్తి ఫైర్ స్టేషన్లో సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి ఝాఖీ లక్ష్మీకాంతరెడ్డి సిబ్బంది వినతి పత్రం సమర్పించారు. 1992లో నిర్మించిన భవనం వర్షాలకు కురుస్తోందని, రెన్యువేషన్ చేయాలని కోరారు. బాత్రూములు బీటలు పడి, వాటర్ సంపు కారుతోందని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే ఎస్టిమేషన్ సిద్ధం చేయాలని ఏఈని ఆదేశించారు. ఝాఖీ గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల విశ్వాసమే పోలీసింగ్

వార్తా వేదిక సూర్య దినపత్రిక --- ( కొల్లాపూర్ )

రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ స్టేషన్లలో ఏకరీతి, పారదర్శక సేవలు అందించాలని డీజీపీ సీవీ ఆనంద్ అధికారులను ఆదేశించారు. ఎస్పీలు, కమిషనర్లతో నిర్వహించిన వర్చువల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఫిర్యాదుల సత్వర పరిష్కారం, మహిళా భద్రత, సైబర్ నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని సూచించారు. వనపర్తి ఎస్పీ సునిత రెడ్డి ఈ సమావేశంలో పాల్గొని, జిల్లాలో అమలవుతున్న ప్రజా అనుకూల పోలీసింగ్ విధానాలను డీజీపీకి వివరించారు.

Follow: f X Instagram
ఆదివారం
05, జులై 2026
సంపుటి : 2 సంచిక : 46
www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
GENERAL NEWS
యాదాద్రి భువనగిరి
https://epaper.vaarthavedikasurya.com







## ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం

### మాజీ కార్పొరేటర్ - కంది శైలజ శ్రీకాంత్

సికింద్రాబాద్, జులై 04(వార్త వేదిక సూర్య)

ప్రజల సమస్యలను పరిష్కరించడమే నా ధ్యేయమని బౌద్ధనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ అన్నారు. శనివారం గొల్లపుల్లయ్య బావి పలు ప్రాంతాల్లో పర్యటించి అక్కడ ఉన్న బస్తి వాసులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్య మైన నాలా పై ఉన్న సమస్యలను మరియు మంచి నీటి సమస్యను ఆమె దృష్టికి తీసుకొనివెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మంచి నీటి సరఫరా తక్కువగా ఉంది కాబట్టి నూతనంగా బోర్ వేల్ పనులను ప్రారంభించారు. అదేవిధంగా మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ కు ఇంచార్జి మల్లికార్జున్ ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ పాత్రలను అందచేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్, పాకసాయి, బ్రహ్మచారి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## గాజులరామారం పరిధిలో కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్న డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్

కుత్బుల్లాపూర్ జులై 04 (వార్త వేదిక సూర్య)



గాజులరామారం డివిజన్ పరిధిలోని వొక్షిత్ ఎన్‌క్లేవ్--1 మరియు 2 కాలనీలలో స్థానికులు ఎదుర్కొంటున్న తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల, నాలా పునరుద్ధరణ తదితర సమస్యలను పరిశీలించిన మేడ్చల్--మల్కాజ్‌గిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ గారు

ఈ సందర్భంగా స్థానిక వాటర్ వర్క్స్ డీజీఎం రవీందర్‌తో పాటు సిఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి మరియు సంబంధిత అధికారులతో కలిసి కాలనీలో పర్యటించి సమస్యలను పరిశీలించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఆయన, తాగునీటి సమస్యతో పాటు డ్రైనేజీ, నూతన సీసీ రోడ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు, నాలా పునరుద్ధరణ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలియజేశారు

స్థానిక ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం మా బాధ్యత అని కూన శ్రీనివాస్ గౌడ్ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బుచ్చిరెడ్డి తో పాటు స్థానిక కాలనీ సభ్యులు గోపాల్ రెడ్డి, సూరపు రాజు, శ్రీకాంత్ రెడ్డి, వల్లెపు వేణు, అంజన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

## ఎస్ఐఆర్ విజయవంతానికి బీఎల్‌వోలతో కలిసి పనిచేసిన అకేం రాఘవేందర్ యాదవ్, రాము యాదవ్

రాజేంద్రనగర్ జులై 04 ( వార్త వేదిక సూర్య ) :

మైలార్‌దేవ్‌పల్లి మెయిన్ విలేజ్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని బీఎల్‌వోలతో కలిసి విస్తృతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అకేం రాఘవేందర్ యాదవ్, రాము యాదవ్ పాల్గొని బీఎల్‌వోలకు సహకారం అందించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించడం, ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే బీఎల్‌వోలను సంప్రదించి సరిచేసుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి అర్హుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి అర్హుడూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకుని ఎన్నికల్లో పాల్గొనడం తమ బాధ్యత అని పేర్కొన్నారు.

ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బీఎల్‌వోలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రజలు స్వచ్ఛందంగా సహకరించి తమ ఓటరు వివరాలను సకాలంలో ధ్రువీకరించుకోవడం ద్వారా పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించడానికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమం లో మైసి రెడ్డి, ప్రవీణ్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

## మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎల్లప్పుడూ ముందుంటా

కూకట్ పల్లి, జూలై 04 (వార్త వేదిక సూర్య) :

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎల్లవేళలా ముందుంటానని మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ జనతా నగర్ శ్రీరామ యూత్ గల్లీలో డ్రైనేజీ మ్యాన్ హోళ్ళు దెబ్బతిన్నాయని స్థానికులు మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన ఆ ప్రాంతానికి వెళ్లి హెచ్ఎండబ్ల్యూఎస్, ఎస్ బి సూపర్వైజర్ ను పిలిపించి సమస్యను వివరించారు. ఎలుకల వల్ల మ్యాన్ హోల్ పూర్తిగా మట్టితో నిండడం వల్ల డ్రైనేజీ పొంగుతుందని స్థానికులు వివరించారు. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ వాటర్ వర్క్స్ సిబ్బందికి సూచించారు. అంతేకాకుండా చాలా రోజులుగా అక్కడ వీధి లైట్ వెలగడం లేదని ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు మాజీ కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లగా అక్కడికక్కడే జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ అధికారులతో ఫోన్లో మాట్లాడి లైట్ ను పునరుద్ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తుకారాం, రాజు, కృష్ణ, నాయకులు కేదార్ మాణిక్, రవీందర్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## మైలార్దేవపల్లి ప్రజా సమస్యలపై కలెక్టర్ సి. నారాయణ రెడ్డి కలిసి వినతిపత్రం అందజేసిన ఉస్కమూరి విజయకుమార్

రాజేంద్రనగర్, జులై 04 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవపల్లి డివిజన్‌లో నెలకొన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించి, క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితులను పరిశీలించాలని కోరుతూ టీడీపీ నాయకుడు ఉస్కమూరి విజయ కుమార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. డివిజన్ పరిధిలో డ్రైనేజీలు పొంగిపొర్లడం, రోడ్లపై చెత్త పేరుకుపోవడం, పారిశుధ్య నిర్వహణ లోపించడం, దెబ్బతిన్న రోడ్లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే శ్రీరామ్ కాలనీ నుంచి వచ్చే మురుగునీరు మధుబన్ కాలనీ చెరువులో కలవడం వల్ల తీవ్ర కాలుష్యం ఏర్పడుతోందని, అదే మురుగునీరు ఎర్రకుంట, , పల్లె చెరువులపై కూడా ప్రభావం చూపుతూ పర్యావరణానికి ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై పలుమార్లు సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందించినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించలేదని తెలిపారు. ఇందిరమ్మ క్యాంటీన్ వద్ద భోజనం చేసే పేదలు, కార్మికులకు ఎండ, వర్షం నుంచి రక్షణ కల్పించే షెడ్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే షెడ్ ఏర్పాటు చేయాలని కోరారు.



మైలార్దేవపల్లి డివిజన్‌లోని అన్ని ప్రధాన సమస్యలను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేయాలని విజయకుమార్ వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆరోగ్యం, పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా అధికారులు తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో పి. వెంకటేష్ నేత, సత్తిబాబు, రాయ్ సుల్త్ ఓజా తదితరులు పాల్గొన్నారు.

# పొంగిపొర్లుతున్న డ్రైనేజీ..

### దుర్వాసనతో ప్రయాణికుల అవస్థలు

రాజేంద్రనగర్, జులై 04 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్ దేవ్‌పల్లి మహిఫిల్ హోటల్ ఎదురుగా ఉన్న బస్ స్టాప్ వద్ద గత కొన్ని రోజులుగా డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతూ తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది. బస్ స్టాప్ పరిసరాల్లో దుర్వాసన వ్యాపించడంతో బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు ఈ బస్ స్టాప్‌ను వినియోగిస్తుండగా, డ్రైనేజీ నీరు రోడ్డుపై ప్రవహించడం వల్ల అక్కడ నిలబడటమే కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దుర్వాసన కారణంగా బస్సు వచ్చే వరకు వేచి ఉండలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. సమస్యపై పలుమార్లు దృష్టికి తీసుకెళ్లినా



సంబంధిత అధికారులు స్పందించలేదని ప్రయాణికులు ఆరోపించారు. ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్న ఈ సమస్యను వెంటనే పరిష్కరించి, డ్రైనేజీ వ్యవస్థను సరిచేయాలని జీహెచ్ఎంసీ అధికారులను కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

# గురువుల గౌరవం -- విద్యార్థుల ప్రోత్సాహం..

### ఘనంగా నిర్వహించిన గురువందన్ కార్యక్రమం - 27 మంది ఉపాధ్యాయులు, 54 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు సన్మానం

రాజేంద్రనగర్, జులై 04 ( వార్త వేదిక సూర్య ) :

సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర అపారమని, విద్యార్థులు ఉన్నత ఆశయాలతో ముందుకు సాగి దేశాభివృద్ధికి తోడ్పడాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. భారత్ వికాస్ పరిషత్ జిజాబాయి శాఖ ఆధ్వర్యంలో శనివారం మణికొండ న్యూ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన "గురువందన్--ఛాత్రాభినందన్" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 27 మంది ఉపాధ్యాయులు, 54 మంది ప్రతిభావంతులైన విద్యార్థులు, వేద పాఠశాలల గురువులు, విద్యార్థులను శాలువాలు, జ్ఞాపికలు, ప్రశంస

పత్రాలతో సత్కరించారు. గురువుల సేవలను కొనియాడుతూ, విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేలా కార్యక్రమం సాగింది. ముఖ్య అతిథులుగా రాష్ట్రపతి అవార్డు గ్రహీత రఘు సతీష్ కుమార్, బీవీపీ చీఫ్ ప్యాట్రన్ రాజశేఖర్ పాల్గొని గురువు సమాజానికి మార్గదర్శి



అని, మంచి గురువుల వల్లే ఉత్తమ పౌరులు రూపుదిద్దుకుంటారని పేర్కొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులు ఈడి నాగరాజు, శివ రామకృష్ణ భారత్ వికాస్ పరిషత్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు, సంస్థ లక్ష్యాలు, సామాజిక సేవలో సంస్థ పాత్రను వివరించారు. కార్యక్రమాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతూ జాయింట్ సెక్రటరీ సి.వి. జగన్నాద్ ఆధ్వర్యంలో డాన్స్ స్కూల్ విద్యార్థులు గురువుల గౌరవార్థం భరతనాట్య ప్రదర్శన ఇచ్చారు. అనంతరం అందరికీ భోజన వసతి కల్పించి, వందేమాతరం, జనగణమనతో కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. కార్యక్రమంలో జిజాబాయి శాఖ అధ్యక్షుడు ఎం. పెంటారెడ్డి, కార్యదర్శి ఎం. మల్లేష్, ఖజాంచి శ్రీనివాసరావు, కన్వీనర్ సి. సత్యలక్ష్మి, భాస్కర్, సతీష్, రామానుజన్, రామారావు, కాశీ, బుజయ్య, ఈరన్న, హర్షన్ రెడ్డి, ప్రసాద్ రావ్, వందన, సిదప్ప, రామకృష్ణ, దూళిపాలతో పాటు సుమారు 20 మంది భారత్ వికాస్ పరిషత్ సభ్యులు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# పోలీసులకు ఆర్థిక నిర్వహణపై అవగాహన సదస్సు



**సైబర్ నేరగాళ్లు ఓటీపీలు, బ్యాంకు వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పవద్దు**

**డిజిటల్ లావాదేవీల్లో అప్రమత్తంగా ఉండాలి**

**అనుమానం వస్తే బ్యాంకు, పోలీసులను సంప్రదించండి**

**బాలానగర్ ఏసిపి పింగిలి నరేష్ రెడ్డి**

కూకట్ పల్లి, జూలై 04 (వార్త వేదిక సూర్య) :

కూకట్‌పల్లి ఎన్ కెఎన్ఆర్ గార్డెన్స్ లో పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం ఆర్థిక నిర్వహణపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. బాలానగర్ డీసీపీ రితీరాజ్ సూచన మేరకు కూకట్‌పల్లి సీఐ సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి, ఆర్థిక నిపుణుడు శ్రీధర్ రావు పాల్గొన్నారు. పోలీసు సిబ్బందికి స్మార్ట్ ఫైనాన్షియల్ ప్లానింగ్, పొదుపు, పెట్టుబడులు, ఆర్థిక మోసాల నివారణపై వారు అవగాహన కల్పించారు. జీతంలో కొంత భాగాన్ని తప్పనిసరిగా పొదుపు చేయాలని, అనవసర అప్పులు, అధిక వడ్డీలకు ఆశపడి మోసపోవద్దని సూచించారు. సైబర్ నేరగాళ్లు ఓటీపీలు, బ్యాంకు వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పవద్దని హెచ్చరించారు. డిజిటల్ లావాదేవీల్లో అప్రమత్తంగా ఉండాలని, అనుమానం వస్తే వెంటనే బ్యాంకు లేదా పోలీసులను సంప్రదించాలని తెలిపారు. ఈ సదస్సులో కూకట్‌పల్లి, బాలానగర్, అల్లాపూర్ పోలీస్ స్టేషన్ల ఎస్ హెచ్ ఓ లు, డి ఐలు, ఎస్సై లు, బాలానగర్ డివిజన్ పోలీసులు, ట్రాఫిక్ విభాగం, ఏ ఆర్ ఫోర్స్ కు చెందిన 125 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం

### ఎస్. వెంకటేష్ కురుమ

రాజేంద్రనగర్, జులై 04 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కాటేదాన్ డివిజన్‌లో ఘనంగా నివాళులర్పించారు. హైదరాబాద్ పాలమూరు కురువ సంగం జంట నగరాల అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ కురుమ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



ఈ సందర్భంగా ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ భూస్వామ్య దోపిడీ, అన్యాయానికి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి రైతాంగ హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఆయన త్యాగం, పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. త్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వారి ఆశయాల సాధనకు కృషి చేయడం సమాజ కర్తవ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, ఉప్పల్ ఆనంద్, రామస్వామి, శంకర్, రాజ్‌కుమార్, రవి, మూర్తి, రఘు, జి. రాజ్‌కుమార్, బొడ్రాయి శివ, సాయి, మొగ్గి భాగ్యమ్మ, రిషి, శివ, మురళి, కిష్టమ్మ, శరణమ్మ, లక్ష్మితో పాటు హైదరాబాద్ పాలమూరు కురువ సంగం సభ్యులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం

వార్తా వేదిక సూర్య దినపత్రిక --- ( కొల్లాపూర్ )

ఉపాధ్యాయుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చిన్నంబావి మండల రెవెన్యూ కార్యాలయంలో ఎంఆర్‌ఏ శ్రీనివాస్కు టీపీయూఎస్ తరఫున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అనుకలి శివరాముడు మాట్లాడుతూ.. పీఆర్సీ, 6 డీఏలు, పెండింగ్ బిల్లుల చెల్లింపుల వంటి సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## రవాణా శాఖ కార్యాలయంలో ఇబ్బందులు

వార్తా వేదిక సూర్య దినపత్రిక --- ( కొల్లాపూర్ )

వనపర్తిలో రవాణా శాఖ కార్యాలయంలో మూత్రశాలలు, మరుగుదొడ్లు, తాగునీటి వసతి లేకపోవడంతో కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా రవాణా శాఖ కార్యాలయం వనపర్తి పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో నాగవరం శివారులో కొత్తకోట రహదారిపై ఏర్పాటు చేశారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వాహనాల రిజిస్ట్రేషన్లు ఇతర పనుల కోసం అధిక సంఖ్యలో వస్తుంటారు.

## అమరవీరుడు దొడ్డి కొమురయ్య త్యాగస్ఫూర్తి చిరస్మరణీయం

### 80వ వర్ధంతి సందర్భంగా గన్‌పార్క్‌లో ఘన నివాళులు

### అమరవీరుల ఆశయ సాధనకు కృషి చేయాలి : పూజారి ప్రవీణ్ కురుమ

రాజేంద్రనగర్, జులై 04 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ తొలి అమర వీరుడు దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ గన్‌పార్క్‌లో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి పూజారి ప్రవీణ్ కురుమ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దొడ్డి కొమురయ్య త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థా యిగా నిలిచిందని, సామా జిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. అన్యాయానికి ఎదురు నిలిచి ప్రజల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మాత్రమే కాకుండా, వారు కలలు కన్న సమానత్వ సమాజ నిర్మాణానికి అందరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. యువత చరిత్రను తెలుసుకుని అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, వారి త్యాగాలను భావితరాలకు చేరవేయాల్సిన అవసరం ఉందన్నారు.

## ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన గొప్ప ప్రజానాయకుడు వంగవీటి మోహనరంగా

### కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

కూకట్ పల్లి, జూలై 04 (వార్త వేదిక సూర్య) :

మాజీ ఎమ్మెల్యే, ప్రజానాయకుడు వంగవీటి మోహనరంగా 79వ జయంతి సందర్భంగా శనివారం కేపీహెచ్‌బీ టెంపుల్ బస్ స్టాప్ వద్ద ఘనంగా నిర్వహించిన జయంతి వేడుకలకు తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మోహనరంగా ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన గొప్ప ప్రజానాయకుడని కొనియాడారు. సమాజ సేవ, ధైర్యసాహసాలు, ప్రజల పట్ల ఆయనకున్న అంకితభావం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కూకట్ పల్లి ఏఎంసీ చైర్మన్ పుష్ప రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, నాయకులు గంధం రాజు, రంగమోహన్, కరుణాకర్, భరత్, అరవింద్ రెడ్డి, కిలారు శ్రీనివాస్ బాబు, రాజేష్ గౌడ్, నళిని కాంత్, బాలరాజు, రాము, నవీన్, కామినేని వాసు, వనజ, సుజాత, వాణి, అరుణ్ స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని మోహనరంగా కి ఘన నివాళులు అర్పించారు.

## పాపారాయుడు నగర్ లో విస్తృతంగా సర్ వెరిఫికేషన్

### ప్రజలు సహకరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉదయ్ రావు పిలుపు

కూకట్ పల్లి, జూలై 04 (వార్త వేదిక సూర్య) :

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఓటరు జాబితా ప్రక్షాళన ప్రక్రియను మరింత పారదర్శకంగా, తప్పులులేని విధంగా నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఆదేశాల మేరకు ఉమ్మడి కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపారాయుడు నగర్ లో శనివారం ప్రత్యేక వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పాపారాయుడు నగర్ కంటెస్టెడ్ ప్రధాన కార్యదర్శి ఉదయ్ రావు, స్వయంగా పాల్గొని, 638 ఛ 639 బూత్ లెవల్ ఆఫీసర్లు, కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు తో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రతి అర్హుడి పేరు నమోదయ్యేలా అవసరమైన ధ్రువీకరణ ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కిషన్ రావు, కొండలరావు, రాజశేఖర్, కృష్ణారెడ్డి, కిషోర్ రావు, సంతోష్ రెడ్డి లతో పాటు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, బీఎల్ఓ లు, బీఎల్ఏలు పాల్గొని వెరిఫికేషన్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు. ప్రజలందరూ ఓటరు జాబితా వెరిఫికేషన్‌ను నిర్లక్ష్యం చేయకుండా, తమ వివరాలను ఒకసారి పరిశీలించి అవసరమైతే సవరణలు చేయించుకోవాలని నిర్వాహకులు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ ప్రత్యేక కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని వారు స్పష్టం చేశారు.

Follow: ‖ ఆదివారం జులై 5, 2026 సంపుటి : 2, సంచిక : 46 ‖
www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
GENERAL NEWS
https://epaper.vaarthavedhikasurya.com


# ముత్తిరెడ్డిగూడెంలో విజయవంతంగా 'టీబీ ముక్త్ భారత్' ప్రచారం

- 119 మందికి వైద్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ
- వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించాలి
- డాక్టర్ కట్టా విజయ్, సర్పంచ్ బాలరాజు

**మోటకొండూరు, జూలై 4(వార్త వేదిక సూర్య):**–యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ముత్తిరెడ్డి గూడెం గ్రామంలో 'టీబీ ముక్త్ భారత్ అభియాన్' (క్షయ వ్యాధి నిర్మూలన) ప్రచార కార్యక్రమం మరియు ఎన్.సి.డి (మధుమేహం, రక్తపోటు తదితర అసాంక్రమిక వ్యాధులు) వైద్య స్క్రీనింగ్ శిబిరం శనివారం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బుడిగే బాలరాజు, మండల వైద్యులు డాక్టర్ కట్ట విజయ్,ఉప సర్పంచ్ వెంకన్న, వార్డ్ మెంబర్లు మరియు వైద్యులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.





### వ్యాధి నిర్ధారణ, అవగాహన

ఈ సందర్భంగా డాక్టర్ కట్టా విజయ్ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.. క్షయ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి, సకాలంలో పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స తీసుకోవడం ద్వారా 'టీబీ రహిత భారతదేశం' లక్ష్యాన్ని సాధించవచ్చని తెలిపారు. డాక్టర్ హారిక, ఆరోగ్య విస్తరణ అధికారి నరసింహాలు క్షయ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, ఉచిత పరీక్షలు మరియు చికిత్స విధానం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ముందస్తు స్క్రీనింగ్, సకాలంలో చికిత్సతో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అధికారులు స్పష్టం చేశారు.

### వైద్య పరీక్షల వివరాలు

ఈ శిబిరంలో మధుమేహం, రక్తపోటు తదితర వ్యాధుల నిర్ధారణ కోసం స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. మొత్తంగా 119 మంది అవుట్ పేషెంట్లు (ఒపి) రాగా.. వారిలో 64 మందికి ఎక్స్–రే పరీక్షలు, 13 మందికి కఫం (కళ్లె) పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి అక్కడికక్కడే ఉచితంగా మందులు అందజేశారు. ల్యాబ్ రిపోర్టులు వచ్చాక మిగతా వారికి కూడా తగిన మందులు పంపిణీ చేస్తామని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీ వైద్య సిబ్బంది జ్యోతి (ఎస్ టి ఎస్ ), నటేష్ (ఎస్ టి ఎల్ ఎస్), ఉమేష్ (ఎక్స్–రే టెక్నీషియన్), స్థానిక వైద్య సిబ్బంది సుహాసిని, అరుణ, ఆశా కార్యకర్తలు మంజుల, జానమ్మ, సీడ్స్ ఎన్జీవో సంస్థ ప్రతినిధులు కలమ్మ, స్రవంతి, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, పారిశుద్ధ్య సిబ్బంది రాములు, భాగ్యమ్మ, రజిత, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిబిరం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ డాక్టర్ విజయ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




# ఉపాధ్యాయుల పిఆర్సి వెంటనే ప్రకటించాలి

- తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టిపియుఎస్ రాష్ట్ర శాఖ పిలుపు



**సంగారెడ్డి, వార్త వేదిక సూర్య, జూన్ 4:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండల తహసీల్దార్ కార్యాలయంలో టిపి యుఎస్ ఉపాధ్యాయ సంఘం డిమాండ్లు నెరవేర్చాలని డిప్యూటీ తహసీల్దార్ కరుణాకర్ రావు ద్వారా ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించారు. అందులో పి ఆర్ సి వెంటనే ప్రకటించాలి, పెండింగ్ డి ఏ లను వెంటనే విడుదల చేయాలని, ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని, ఉపాధ్యాయుల ఇతర పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం పోరాటం నిరంతరం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపియూస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీవర్ధన్, సభ్యులు ఆముదయ్య, శివచందర్, సాయికృష్ణ, సత్యనారాయణ, గురునాథ్ పాల్గొన్నారు.

# మునిపంపుల జెడ్పీహెచ్ఎస్‌లో జూనియర్ అసిస్టెంట్ డిప్యుటేషన్ రద్దు చేసి పాఠశాలలోనే కొనసాగించాలి

**రామన్నపేట (వార్తా వేదిక సూర్య) జులై 4**
రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్‌ను డిప్యుటేషన్‌పై ఇతర చోటుకు పంపిన నిర్ణయాన్ని వెంటనే రద్దు చేసి, విద్యార్థులు మరియు పాఠశాల పరిపాలనా అవసరాల దృష్ట్యా అదే పాఠశాలలో కొనసాగించాలని కోరుతూ మునిపంపుల గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం, సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేశం మాట్లాడుతూ జూనియర్ అసిస్టెంట్ డిప్యుటేషన్ కారణంగా పాఠశాల పరిపాలనా పనులు తీవ్రంగా దెబ్బతింటున్నాయని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పాఠశాల సజావుగా నిర్వహణ కొనసాగాలంటే సంబంధిత జూనియర్ అసిస్టెంట్‌ను మునిపంపుల జెడ్పీ ఉన్నత పాఠశాలలోనే కొనసాగించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు తొలుపునూరి శ్రీనివాస్, సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేముల నాగరాజు, నాయకులు గంటెపాక శివకుమార్, మేడి ముకుంద, పుట్టల ఉదయ్ కుమార్, అప్పం సురేందర్ తదితరులు పాల్గొన్నారు



# సోషల్ వెల్ఫేర్ లో ఇంటర్ స్పాట్ కౌన్సిలింగ్



**మోత్కూరు, జూలై 04 ( వార్త వేదిక సూర్య):** పదవ తరగతి ఉత్తరైన విద్యార్థినీ, విద్యార్థులకు ఈ నెల 6న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ స్పాట్ అడ్మిషన్ల కోసం కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు మోత్కూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఏం స్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గురుకులాలలో చేరే విద్యార్థులు తమ కుల ఆదాయ టిసి బోనఫైడ్ ఒరిజినల్ ధ్రువ పత్రాలతో పాటు పదవ తరగతి ఉత్తీర్ణత పొందిన ఆన్లైన్ ధృవీకరణ తో వలిగొండ, (బాలుర ) బీబీనగర్ ( బాలిక). హాజరు కావాలన్నారు. ఈ సువర్ణావకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బాధిత కుటుంబానికి అండగా 'బొట్ల సుశీల-ఎల్లయ్య ఫౌండేషన్'

- మృతుని కుటుంబానికి 25 కిలోల బియ్యం పంపిణీ



**మోటకొండూరు /వార్తా వేదిక సూర్య:**–మోటకొండూరు మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బింగి శ్రీహరి కుటుంబానికి 'బొట్ల సుశీల–ఎల్లయ్య ఫౌండేషన్' అండగా నిలిచింది. కష్టకాలంలో ఉన్న ఆ బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ఫౌండేషన్ సభ్యులు ముందుకు వచ్చారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొట్ల శ్రీనివాస్ – ఉమామహేశ్వరి దంపతులు తమ కుటుంబ సభ్యులు మరియు మిత్రులతో కలిసి శుక్రవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం తక్షణ సాయంగా వారికి 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఆపత్కాలంలో దాతృత్వం చాటుకుని తమకు సాయం చేసిన ఫౌండేషన్ సభ్యులకు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులతో పాటు స్థానికులు గడ్డం రమేష్, వంగాల స్వామి, బొట్ల మల్లేష్, కొంపల్లి నరసింహ, వంగపల్లి చిరంజీవి, కొల్లూరి నర్సింగరావు, వంగపల్లి నరేష్, బింగి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భోగారం చేనేత సహకార సంఘం ఎన్నికలు



**రామన్నపేట, వార్తా వేదిక సూర్య జులై 4 :** రామన్నపేట మండలం భోగారం చేనేత సహకార సంఘం ఎన్నికల నామినేషన్ సందర్భంగా పోటీ చేస్తున్న పద్మశాలి సొసైటీ డైరెక్టర్ల అభ్యర్థులు భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ ర్యాలీలో బోగారం బీఆర్ఎస్ పార్టీ పద్మశాలి శ్రేణులు, పద్మశాలి కుటుంబ సభ్యులు, గౌరవ సర్పంచ్. మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థులకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం నినాదాల మధ్య ఉత్సాహభరిత వాతావరణంలో నామినేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది.

# జనంపల్లి గురుకులు పాఠశాలలో ప్రత్యేక అవగాహన

- నిర్వహించిన రామన్నపేట మండల న్యాయ సేవ అధికార సంస్థ
- ముఖ్య అతిథులుగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య

**యాదాద్రి భువనగిరి/వార్త వేదిక సూర్య :–**
రామన్నపేట మండల పరిధిలోని జనంపల్లి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య, ప్యానల్ అడ్వకెట్లు బర్ల డేవిడ్, మామిడి వెంకట్ రెడ్డి, కునూరు శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెజిస్ట్రేట్ మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా అన్ని రంగాలలో ముందు ఉండాలన్నారు. విద్యా వ్యవస్థ వల్లనే ప్రపంచాన్ని మార్చే అవకాశం ఉంటది. విద్యార్థులకి ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కారం దిశగా అడుగులు వేయాలని సూచించారు. అందరికీ పలు రకాల చట్టాలపై అవగాహన పొందాలని, విద్యా హక్కు చట్టం, బాలకార్మిక నిరోధక చట్టం, బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం, లేబర్ చట్టాలు, మాదక ద్రవ్యాలు, అన్ని రకాలుగా ఎలాంటి సమస్య వచ్చిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులకి పాఠశాలలో గాని, వచ్చి వెళ్ళే దారిలో ఆకతాయిల వల్ల గాని ఏమైనా సమస్య అనిపించిన వెంటనే పాఠశాలలో ఏర్పాటు చేసిన చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కి గానీ, స్థానిక పోలీస్ స్టేషన్ లలో గానీ, మండల స్థాయిలో ఉన్న న్యాయ సేవ అధికార సంస్థ దృష్టికి గాని తీసుకురావాలని, ఎవరు కూడా అధైర్య పడవద్దని సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి వేరే బయటి ఆలోచనలు పెట్టుకోకుండా, పుస్తకాలు చదవడం మీదనే దృష్టి పెట్టాలి, చెడు దారి పట్టించే ఆలోచనలు పక్కకి నెట్టేసి, ఏమి ఆలోచనలు చేసిన మంచి నిర్ణయాలు తీసుకునే విధంగా ఉండాలని అన్నారు. సమాజం పట్ల మంచి అవగాహనతో ఉండాలన్నారు. సమాజంలో మన హక్కులు, బాధ్యతలు నిర్వహణలో భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, పాఠశాల ప్రిన్సిపాల్ కె. నాగమ్మ, ఏటీపీ డి.సునీత, డిప్యూటీ వార్డెన్ బి.పల్లవి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ జె.కృష్ణవేణి, హేమలత, డి. మంజుల, పి. గంగమ్మ, పోలీసు సిబ్బంది రాఘవేందర్, కృష్ణమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.




# సమిష్టి కృషితో కళాశాలను మరింత బలోపేతం చేయాలి

- ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సురేష్ రెడ్డి



**మోత్కూరు, జూలై 04 ( వార్త వేదిక సూర్య);** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమమైన విద్యా బోధనతో సమిష్టిగా కృషి చేసి, కళాశాలను మరింత బలోపేతం చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి బి సురేష్ రెడ్డి కోరారు. శనివారం ఆయన మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం లెక్చరర్లతో సమావేశం ప్రిన్సిపాల్ ఆర్. రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయిలో 9వ స్థానంలో నిలిచేందుకు కృషిచేసిన అధ్యాపకులను ఆయన అభినందించారు ఈ విద్యా సంవత్సరంలో మరింత సమిష్టి కృషితో ఉత్తమమైన బోధనను అందించి కళాశాల నుండి వెళ్లిన ప్రతి విద్యార్థి తనదైన గుర్తింపు తెచ్చుకునేలా అధ్యాపకులు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ కళాశాలలో చేరే విద్యార్థుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలలో చేర్పించి ఆ ప్రయోజనాలను సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను బాధ్యతకలిగిన పౌరులుగా తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల సంఖ్యపై ఆరా తీసి ప్రస్తుతం కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థిని కళాశాల అంబాసిడర్ గా తీర్చిదిద్దాలని కోరారు కార్యాలయ రికార్డుల నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి




**సంగారెడ్డి, వార్త వేదిక సూర్య, జూన్ 4:** రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతుల కళ్లలో సంతోషం నింపిందని టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం సంగారెడ్డి పట్టణంలోని ఐబీ ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆమె పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, ప్రజా పాలనలో రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచాలనే లక్ష్యంతో రైతు భరోసా నిధులను విడుదల చేయడం రైతాంగానికి ఎంతో ఊరటనిచ్చే నిర్ణయమని పేర్కొన్నారు. రైతులు వ్యవసాయ పనులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమం కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని ఆమె తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి రైతు కుటుంబానికి లబ్ధి చేకూరేలా ప్రభుత్వం కార్యాచరణ చేపడుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న రైతు అనుకూల నిర్ణయాలు వ్యవసాయ రంగానికి కొత్త ఊపునిస్తున్నాయని, రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరూ అభినందించాలని నిర్మలా జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్, బ్లాక్ ప్రెసిడెంట్ జార్జ్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ చిద్రుప్ప రఘు గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, కంది మండల ప్రెసిడెంట్ మొగులయ్య, ఏస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీహరి, కౌన్సిలర్ వంశీ, నాయకులు అడ్డు, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
ఆదివారం
జులై 5, 2026
సంపుటి : 2, సంచిక : 46
Follow:




# ఉపాధి హామీ పనుల్లో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు

**- జిల్లా అడిషనల్ డి.ఆర్.డిఏ**
**గుర్రం సురేష్**





**మోత్కూరు, జూలై 04 ( వార్త వేదిక సూర్య)** : ఉపాధి హామీ పనుల అమలులో అవినీతికి పాల్పడిన నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా అడిషనల్ డి ఆర్ డి ఏ గుర్రం సురేష్ హెచ్చరించారు. మోత్కూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం 16వ విడత ఉపాధి హామీ సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల కల్పనలో జిల్లాలో మోత్కూరుమండలం ముందంజలో ఉందన్నారు. పలు అంశాల్లో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు మరింత బాధ్యతతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.. రికార్డుల నిర్వహణలో ఈ ఏడాది పోలిస్తే ప్రస్తుతం మెరుగ్గా ఉందని తెలిపారు. కొత్త జాబ్ కార్డుల జారీకి ఎలాంటి టెక్నికల్ సమస్యలు లేవని, ఉపాధి హామీ పనులకు వచ్చే ప్రతి అర్హులైన కార్మికుడు తప్పనిసరిగా జాబ్ కార్డు పొందాలని కోరారు. ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం వహించిన పంచాయతీరాజ్ ఏఈకి రూ.614, టెక్నికల్ అసిస్టెంట్లకు రూ.213, పంచాయతీ కార్యదర్శులకు రూ.4,730, కంప్యూటర్ ఆపరేటర్‌కు రూ.500, ఎఫ్ఏలకు రూ.612 చొప్పున మొత్తం రూ.6669 జరిమానా విధించినట్లు తెలిపారు. ప్రస్తుతం వానాకాలంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండలంలో 35 వేల మొక్కలు నాటాలన్న లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. అనంతరం 01-04-2025 నుండి 31-03-2026 వరకు ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్, స్వయం సహాయక సంఘాలు, మన ఊరు--మనబడి పథకాల కింద ఖర్చు చేసిన నిధులపై 19-06-2026 నుండి 03-07-2026 వరకు మండలంలోని గ్రామాలల్లో సామాజిక తనిఖీలు నిర్వహించగా డీఆర్పీలు నివేదికలు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ మందాడి ఉపేందర్ రెడ్డి, ఎస్టీఎం తిరుపతన్న, విజిలెన్స్ మేనేజర్ ఆదిత్య, జేసీక్యూవో ఫసియుద్దీన్, ఎంపీడీవో బాలాజీ, ఎంపీఓ రవూఫ్ అలీ, ఎస్ఆర్పీలు అశోక్, వెంకన్న, ఏపీవో కరుణాకర్ పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నియామకాన్ని రద్దు చేయాలి



**మోత్కూరు, జూలై 04 ( వార్త వేదిక సూర్య ):** మోత్కూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నూతన నియామకాన్ని వెంటనే రద్దు చేయాలని ముషిపట్ల మాజీ సర్పంచ్ తండ సత్తయ్య గౌడ్ కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నాయకులు , సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు అభిప్రాయాలు సేకరించకుండా కొత్త నియామకాన్ని చేపట్టడం సరైన నిర్ణయం కాదన్నారు. ప్రస్తుతం ప్రకటించిన మండల అధ్యక్షుడు నియమకంపై మండలంలో ఏలాంటి సమావేశాలు నిర్వహించకుండా పార్టీ శ్రేణులు అభిప్రాయాలు తెలుసుకోకుండా స్థానిక నాయకులు సంప్రదింపులు జరగకుండా ఎమ్మెల్యే ఏకపక్షం నిర్ణయంతో ప్రకటించబడ్డారని పేర్కొన్నారు. ఇటువంటి విధానం పార్టీ కార్యకర్తల మనోభావాలకు విరుద్ధంగా ఉందని వెంటనే ఈ నియామకం రద్దు చేయాలన్నారు. తాను రెండు పర్యాలుగా ముషిపట్ల గ్రామ సర్పంచిగా పనిచేశానని, గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడి పార్టీ బలోపతానికి సేవలందిస్తున్నని సత్తయ్య తెలిపారు. తనలాంటి సీనియర్ నాయకులను పక్కనపెట్టి ఏలాంటి సంప్రదింపులు చేయకుండా నియమకాలు చేపట్టడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మండల అధ్యక్షుడు ఎంపిక ప్రక్రియలో స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బీర్ల అయిలయ్య,నియోజవర్గ ఇంచార్జ్ ర్జి గుడిపాటి నర్సయ్య తోపాటు మండల సీనియర్ నాయకులను అభిప్రాయాలు తెలుసుకొని అందరి ఏకాభిప్రాయం మేరకే మండల అధ్యక్షుడిగా నియమించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ కారు పోతుల వెంకన్న గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి సమీర్,పనకబండ మాజీ సర్పంచ్ సూదగాని పాండు,మండల నాయకులు మెంట నగేష్,కురిమిళ్ల రాములు, జినుకల కనకయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎర్రసానిపల్లి సందీప్,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు నిమ్మల శ్రీను,కొల్లు రమేష్, అవిశెట్టి కిరణ్ ,షాకీరుద్దీన్, బీసు రాహుల్, కొల్లూరి యాదగిరి, కెమిడి రాములు,బుషిపాక పరుశరాములు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి**
**యానాల దామోదర్ రెడ్డి**



**మోత్కూరు, జూలై 04 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దొడ్డి కొమురయ్య చరిత్రను నేటి తరాలకు తెలియజేసేందుకు పాఠ్యాంశాల్లో చేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి పురస్కరించుకొని శుక్రవారం సీపీఐ మోత్కూరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో కొముర య్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరవీరుడిగా, వేలాది మంది అమరులలో తొలి త్యాగధనుడిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని ఆయన సేవలను కొనియాడారు.. నిజాం నిరంకుశ పాలన, దమనకాండకు వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం సాయుధ పోరాటంలో పాల్గొని తన ప్రాణాలను అర్పించిన మహనీయుడని పేర్కొన్నారు. కొమురయ్య లాంటి మహోన్నత పోరాటయోధుడి జీవితం, త్యాగాలు భావితరాలకు ఆదర్శంగా నిలవాలంటే ఆయన చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు బుషిపాక నర్సింహ్మ ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మొగుళ్ల శేఖర్ రెడ్డి, సీపీఐ మండల సహాయ కార్యదర్శి పులకరపు మల్లేష్, మహిళ సంఘం నాయకులు జంపాల జయమ్మ,, యానాల సంధ్యారాణి, పట్టణ సహాయ కార్యదర్శి గొలుసుల యాదగిరి, తాడూరు లక్ష్మీ నర్సయ్య, బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడు పెండెం వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి మండల అధ్యక్షుడు బోడ సోమనర్సయ్య, స్థానిక నాయకులు పెండెం శ్రీనివాస్, అల్లం ఈశ్వరయ్య,బాసోజు బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత మెగా క్యాంపు రక్తదాన శిబిరం




**సంగారెడ్డి,వార్త వేదిక సూర్య, జూన్ 4:** సంగారెడ్డిలోని సాహితి హాస్పిటల్‌లో ఉచిత న్యూరో, ఆర్థో, డయాబెటిక్ మెగాహెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. పక్షవాతం, వెన్ను--మెడ నొప్పులు, ఫిట్స్, తలనొప్పి, కీళ్ల సమస్యలు, మధుమేహం తదితర వ్యాధులకు నిపుణుల వైద్య సలహాలు, పరీక్షలు అందుబాటులో ఉంటాయి.ఆర్థో సర్జరీలపై 20% తగ్గింపు, ల్యాబ్ పరీక్షలపై 50% తగ్గింపు, మందులపై 15% తగ్గింపు ఇవ్వడంతో పాటు ఎన్ సి ఎస్ ఈఈజి , హెచ్ బి 1ఏ పరీక్షలకు ప్రత్యేక రాయితీలు ఉన్నాయిశిబిరం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు, ఉచిత రక్తదాన శిబిరం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించబడుతుంది. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## యూరియా యాప్ రద్దు చేయాలి



**మోత్కూరు, జూలై 04 ( వార్త వేదిక సూర్య):** అన్ లైన్ తో సంబంధం లేకుండా సాగుచేస్తూ భూమి కలిగిన ప్రతి రైతుకు పాత పద్ధతిలోనే యూరియా సరఫరా చేయాలని, రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్న యూరియా యాప్ ను తక్షణమే రద్దు చేయాలని, రైతు సంఘం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మోత్కూరులో విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యూరియా సరఫరా కోసం ప్రవేశపెట్టిన కొత్త యాప్ కారణంగా సాగుభూమి ఉండి కూడ పట్టాదారు పాసు పుస్తకాలు లేని కారణంగా అనేక మంది రైతులు యూరియా పొందలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు నార్లు పోసి, నాట్లు వేసేందుకు సిద్ధమవుతున్న రైతాంగంలో నేటికీ చాలామందికి స్మార్ట్ ఫోన్లు లేవన్నారు. అంతేకాకుండా యూరియా యాప్ ఓపెన్ చేసే సమయంలో సిగ్నల్స్ ఉండకపోవడం, ఉన్నా యాప్ ను ఉపయోగించి యూరియా బుక్ చేసుకోవడం రైతులకు ఇబ్బందిగా మారిందన్నారు. యాప్ ల పేరుతో కేంద్ర ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని, పాత పద్ధతిలోనే రైతాంగానికి యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడంతో వ్యవసాయ పెట్టుబడి భారం అధికమైందని, రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు సబ్సిడీ పై అందించాలని కోరారు.

## పాఠశాలలో మౌళిక సదురుపాయాలు కల్పించాలి



**మోత్కూరు, జూలై 04 ( వార్త వేదిక సూర్య):** సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలలో నెలకొన్న మౌళిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్కోప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ జిల్లా కోఆర్డినేటర్ వి.సోమనర్సయ్య ప్రభుత్వాన్ని కోరారు.శనివారం స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల ఆవరణంలో స్కోప్ స్వచ్ఛంద సంస్థ,యూనిసెఫ్ సహకారంతో మహిత లయన్స్ ఫర్ చైల్డ్ రైట్స్ ఆధ్వర్యంలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అనుగుణంగా పాఠశాలలో ప్రత్యేక మరుగుదొడ్లను మూత్రశాలను ఏర్పాటు చేయాలన్నారు.బాల్య వివాహాల నివారణ, డ్రాఫౌట్ పై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య,సంస్థ సభ్యులు వెంకటేష్ అశ్విని నరసింహారాజు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన చేనేత సహకార ఎన్నికల నామినేషన్ల పర్వం



**మోత్కూరు, జూలై 04 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు చేనేత సహకార ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ముగిసింది. 9 డైరెక్టర్లలో 7 జనరల్ స్థానాలకు కాగా 2 మహిళలకు ఉన్నాయి. 7 జనరల్ స్థానాలకు 18 మంది 2 మహిళ స్థానాలకు 6 మంది నామినేషన్లు వేశారని ఎన్నికల అధికారి సయ్యద్ సుజాత్ అలీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 9 డైరెక్టర్ల గాను మొత్తం 24 నామినేషన్లు చేనేత కార్మికులు దరఖాస్తులు చేసుకున్నారని చెప్పారు. 5 న పరిశీలన 6న స్క్రూట్ని, విత్ డ్రా 10న ఓటింగ్ ఉంటుందని తెలిపారు.

## రైతులకు వరి విత్తనాల పంపిణీ



**మోత్కూరు, జూలై 04 ( వార్త వేదిక సూర్య):** రాజేందర్ నగర్ విశ్వవిద్యాలయం శాస్త్ర శాస్త్రవేత్తలు నిర్ధార్షించిన కే. ఎన్.ఎం 1638 సన్న రకం వరి విత్తనాలను రైతులు పంటపొలాలకు సాగు చేయుటకు ఉపయోగించుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు కోరారు. శనివారం సింగిల్ విండో కార్యాలయంలో రైతులకు ఈ కేఎన్ఎం సన్నారకం విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వద్దేమాన్ కీర్తి, రైతులు దెండే యాదగిరి, కప్పే మల్లేశం, శ్రీనివాసరెడ్డి, సంగం సీఈఓ కే వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**